
ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
3
శ్రీపొట్టిశ్రీరాములు
నెల్లూరు
జిల్లా వార్తలు
బుధవారం 24 జనవరి 2024



ముగ్గురు ఎస్‌ఐలకు ఉద్యోగోన్నతి

నెల్లూరు(క్రైం): గుంటూరు రేంజ్ పరిధిలో పలువురు ఎస్‌ఐలకు సీఐలుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఐజీ పాలరాజు మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో నెల్లూరు రూరల్ పోలీసు స్టేషన్ ఎస్‌ఐ షేక్ సుభానీ, ఇటీవల బాపట్ల జిల్లాకు బదిలీపై వెళ్లిన సీహెచ్ కృష్ణానందం, ట్రాన్స్‌కోలో విధులు నిర్వహిస్తున్న కే సాంబశివరావు ప్రమోషన్ పొందారు.


సెబ్ ఏఈఎస్ బదిలీ

రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరోలో పలువురు ఏఈఎస్‌లను బదిలీ చేస్తూ కమిషనర్ రవిప్రకాష్ ఉత్తర్వులు జారీచేశారు. నెల్లూరు ఏఈఎస్ కృష్ణకిషోర్‌రెడ్డి గుంటూరుకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఇంకా ఎవరినీ నియమించలేదు.

యువతే కీలకం!

నే'తల'రాతను మార్చేది వారే..

త్వరలో జరగనున్న ఎన్నికల కురుక్షేత్రంలో విజేతలెవరో, పరాజితులెవరో ఈసారి యువతే నిర్ణయించనుంది. జిల్లా మొత్తం ఓటర్లలో యువకుల ఓట్లే అత్యధికంగా ఉండటంతో నాయకుల తలరాతలు యువ ఓటర్ల అభిప్రాయంపైనే ఆధారపడి ఉంది. తుది ఓటర్ల జాబితా గణాంకాల ప్రకారం జిల్లా మొత్తం ఓటర్లలో 18 నుంచి 39 ఏళ్లలోపు ఉన్న ఓటర్లే అత్యధికంగా ఉన్నారు. 44.11 శాతం ఓటర్లతో ఎన్నికల ఫలితాలను దిశానిర్దేశం చేసే స్థాయిలో యువతరం ఉండటం విశేషం. ఓటర్ల బలంలో మధ్య వయస్కులు తరువాత స్థానంలో ఉన్నారు. 50 నుంచి 69 సంవత్సరాల మధ్య వయస్కులు 38.93 శాతం ఉన్నారు. వృద్ధుల భాగస్వామ్యం 16.96 శాతం. జిల్లా ఓటర్లను యువతరం, నడివయస్కులు, వృద్ధులు అనే మూడు కేటరిగిరీలుగా విభజిస్తే సార్వత్రిక ఎన్నికల్లో యువతరం పాత్రే కీలకంగా కనిపిస్తోంది. వీరి మద్దతును ఏ పార్టీ కూడగట్టుకుంటుందో ఆ పార్టీ అభ్యర్థులకే విజయావకాశాలు ఎక్కువగా ఉండే అవకాశం కనిపిస్తోంది.





ఎన్నికల్లో జయాపజయాలను నిర్ణయించడంలో యువతరం పాత్రే కీలకం. 18 నుంచి 39 ఏళ్ల మధ్య వయస్కుల్లో ఆవేశం, ఉత్సాహం ఎక్కువ పాళ్లలోనే ఉంటాయి. వీరిలో సమాజ పరిస్థితుల పట్ల స్పందించే గుణం ఎక్కువగా ఉంటుంది. పోలింగ్ రోజు వీరి ఓటింగ్ శాతం అత్యధికంగా ఉంటుంది. ఓటర్లను చైతన్యం చేయడంలోనూ వీరి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ప్రధానంగా అధికార పార్టీ పరిపాలన తీరుతెన్నుల ఆధారంగానే ఓటు ఎవరికి వేయాలి అనే విషయాన్ని వీరు నిర్ణయించుకుంటారు. ఐదేళ్లు పాలించిన అధికార పార్టీ యువతకు చూపిన ఉపాధి అవకాశాలు, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి చేసిన కృషి, సమాజంలోని సగటు మనిషికి లభిస్తున్న శాంతి భద్రతలు.. ఇవన్నీ యువతరం ఓటుపై ప్రభావం చూపుతాయి. ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంలోనూ యువత ప్రధానంగా ఈ అంశాలకే ప్రాధాన్యం ఇచ్చింది. యువతరం ఆలోచన తీరు ఎలా ఉంటుంది, ఏ అంశాలను ప్రామాణికంగా తీసుకొని ఓటు వేయబోతున్నారన్న విషయమే రానున్న ఎన్నికల ఫలితాల్లో అత్యంత కీలకంగా మారనుంది.

● ఓటర్లలో యువ రక్తమే అధికం

తుది ఓటర్ల జాబితా ప్రకారం జిల్లా మొత్తం ఓటర్ల సంఖ్య 19,08,794. పురుష ఓటర్లు 9,35,195, మహిళా ఓటర్లు 9,73,089 మంది, ఇతరులు 214 మంది ఉన్నారు. ఇందులో యువ ఓటర్ల శాతం 44.11 మంది ఉన్నారు. 18 నుంచి 39 సంవత్సరాల మధ్య 8,42,066 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 18-19 సంవత్సరాల వయసు కలిగిన వారు 36,175 మంది ఉన్నారు. మొత్తం జనాభాలో వీరి శాతం 1.89. వీరంతా దాదాపుగా కొత్త ఓటర్లు. తొలిసారిగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు ఓటు వేయబోతున్నారు. ఇక 20-29 ఏళ్ల వయసులో 3,12,440 మంది ఓటర్లు (16.37 శాతం) ఉన్నారు. 30-39 ఏళ్ల వయసు కలిగిన వారు 4,93,451 మంది (25.85 శాతం) ఉన్నారు.

● వృద్ధుల శాతం 16.96

మొత్తం ఓటర్లలో వృద్ధుల ఓట్ల సంఖ్య కీలకంగానే కనిపిస్తోంది. 60 నుంచి 89 ఏళ్ల కేటగిరీలో మొత్తం 3,22,680 ఓటర్లు ఉన్నారు. మొత్తం ఓటర్లలో వీరు 16.93 శాతం మంది ఉన్నారు. 60-69 ఏళ్ల మధ్య 1,96,829 మంది (10.31 శాతం), 70-79 మధ్య 97,004 (5.08 శా తం), 80-89 మధ్య 28,849 (1.57) శాతం మంది ఓటర్లు ఉన్నారు. కుటుంబ బాధ్యత నిర్వర్తించే ఇంటి పెద్దల ఆదేశాలు, ప్రభుత్వాలు అందించే సామాజిక పింఛన్లు, విశ్రాంత ఉద్యోగుల విషయంలో రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఈ వర్గం ఓటర్లపై ఎక్కువ ప్రభావం చూపే అవకాశం ఉంది.

నడివయస్కుల ఓట్లు 38.93 శాతం

40 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్కులు మొత్తం ఓటర్లలో 38.93 శాతం మంది ఉన్నారు. మొత్తం ఓటర్లు 19.08 లక్షల పైచిలుకు ఉండగా అందులో నడివయస్కులు 7,43,160 మంది ఉన్నారు. మొత్తం జనాభాలో వీరి శాతం 38.93. 40-49 సంవత్సరాల గ్రూపులో 4,29,668 మంది ఓటర్లు (22.51 శాతం) ఉన్నారు. 50-59 ఏళ్ల గ్రూపులో 3,13,492 మంది ఓటర్లు (16.42 శాతం) ఉన్నారు. ఎన్నికల ఫలితాల నిర్ధారణలో నడివయస్కుల మనోభావాలు చాలా కీలకంగా కనిపిస్తున్నాయి. సాధారణంగా ఈ వయసులో ఉన్నవారు కుటుంబానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. పార్టీలు, వారి సిద్ధాంతాలు, కులాలు.. ఇలాంటి అంశాలు ఈ వర్గంపై పెద్దగా ప్రభావం చూపవు. తన కుటుంబం ఆర్థిక పరిస్థితికి ఏ అంశాలు అనుకూలిస్తున్నాయి, ప్రతిబంధకాలుగా ఏవి అన్న విషయాలే ఈ వర్గాల ఓటు మార్గమేటో నిర్ణయిస్తాయని నిపుణులు అభిప్రాయం. ఆ కోణంలో చూస్తే, నిత్యావసర సరుకుల ధరలు, ఆరోగ్యపరంగా అందుతున్న సేవలు, పిల్లల చదువులు, ఉద్యోగాల విషయంలో జరుగుతున్న మేళ్లు, సంక్షేమ పథకాల అమలు తీరు ఈ ఓటర్లపై ప్రభావం చూపుతా యి. గమనించాల్సిన విషయం ఏమంటే ఈ గ్రూప్‌లో 40-49 ఏళ్ల మధ్య 22.51 శాతం ఉంది ఉన్నారు. ఒకవిధంగా వీరిని కూడా యువకులుగానే భావించాల్సి ఉంటుంది. వీరిలోనూ ఉడుకు రక్తం, కుటుంబంతోపాటు సమాజం పట్ల బాధ్యత పాళ్లు ఎక్కువగా ఉంటాయి. అధికారంలో ఉన్న నాయకుల నైతిక ప్రవర్తన, తన తోటి మనిషి ధన, మాన, ప్రాణాలకు లభిస్తున్న రక్షణ, కుటుంబా లను పతనం చేస్తున్న అనైతిక బలహీనతలు.. వాటికి కారణమైన పార్టీలు.. ఇవన్నీ ఈ ఏజ్ గ్రూప్ ఓట ర్లపై ప్రభావితం చూపిస్తాయి. ఈ కోణంలో చూస్తే నడివయస్కుల గ్రూపు ఓటర్లు అధికార పార్టీ గడిచిన ఐదేళ్లు సాగిం చిన పరిపాలన తీరుతెన్నులే ఈ ఓటర్ల మనోభా వాలపై ఎక్కు వ ప్రభావం చూపుతాయి.

\- నెల్లూరు ఆంధ్రజ్యోతి



ఎన్నికలకు సిద్ధంగా ఉండండి : ఎస్పీ

నెల్లూరు (క్రైం) : రాబోయే ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాళికలు సిద్ధం చేసు కొని అంతా సన్నద్ధం కావాలని ఎస్పీ తిరుమలేశ్వర రెడ్డి పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. నగరంలోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం జరిగిన నేర సమీక్షలో ఆయన మాట్లాడారు. స్టేషన్ల పరిధిలోని గ్రామాలను సందర్శిస్తూ గ్రామ సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతులను చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలు, పోలీసుల మధ్య ఒక అవినాభావ సంబంధాన్ని మెరుగు పరుచుకోవాలని ఆదేశించారు. ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్లను వెంటనే బైండోవర్ చేసి వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, లైసెన్సులు కలిగిన ఆయుధాలను డిపాజిట్ చేయించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులు, టోల్‌ప్లాజాల వద్ద క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణకు బీట్ వ్యవస్థను మరింతగా బలోపేతం చేయాలని, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలన్నారు. అనంతరం పెండింగ్‌లో వివిధ కేసులపై అధికారులతో సమీక్షించారు. పెండింగ్ కేసులను తగ్గించడంలో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు.

పక్కా ప్రణాళికతో రెడీ కండి!

● అధికారులతో కలెక్టర్ హరినారాయణన్

నెల్లూరు(హరనాథపురం): ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పక్కా ప్రణాళికతో సిద్ధమవ్వాలని కలెక్టర్ హరినారాయణన్ జిల్లా యంత్రాంగాన్ని సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఎన్నికల ప్రక్రియకు ముందస్తు ఏర్పాట్లపై రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో ఆయన సమీక్షించారు. ప్రతి ఎన్నిక కొత్తగానే ఉంటుందని భావించి ఏ చిన్న పొరపాటు జరిగినా, నిబంధనలు అతిక్రమించినా ఎవరూ కాపాడలేరని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు ఒకేసారి జరగనున్న దృష్ట్యా ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, అధికారులంతా బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులంతా రిటర్నింగ్, నోడల్ అధికారులు తమకు అవసరమైన సిబ్బందిని ముందుగానే సమకూర్చుకోవాలని సూచించారు. ఈ సమీక్షలో కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్, కందుకూరు సబ్‌కలెక్టర్ విద్యాధరి, డీఆర్వో లవన్న, ట్రైనీ కలెక్టర్ సంజనాసింహ, ఏఎస్పీ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

● రామాయపట్నం నిర్వాసితులకు..

రామాయపట్నం పోర్టు నిర్వాసితుల కోసం ఇంకా చేపట్టాల్సిన పునరావాస కార్యక్రమాలను వేగవంతం చేయాలని కలెక్టర్ హరినారాయణన్ ఆదేశించారు. మంగళవారం ఆ పోర్టుకు సంబంధించిన అంశాలపై అధికారులతో ఆయన సమావేశమయ్యారు. పునరావాస కార్యక్రమాలపై పోర్టు ఎండీతో చర్చించారు. కర్లపాలెం, సాలిపేట, ఆర్‌అండ్‌ఆర్ కాలనీల నిర్మాణ ప్రగతిని, ఇండస్ట్రియల్ హబ్ ప్రగతిపై చర్చించారు. ఈ సమావేశంలో పోర్టు ఎండీ ప్రతాప్‌రెడ్డి, కందుకూరు సబ్‌కలెక్టర్ విద్యాధరి తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరులో 28న 'రా.. కదలిరా!'

- బహిరంగ సభలో పాల్గొననున్న చంద్రబాబు
- కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం
- టీడీపీ శ్రేణులకు నేతల పిలుపు

నెల్లూరు (వైద్యం), జనవరి 23 : 'రా కదలిరా' పేరిట తెలుగు దేశం పార్టీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్న బహిరంగ సభ ఈ నెల 28వ తేదీన నెల్లూరులో జరగనుంది. ఈ కార్యక్రమ విజయవంతం కోసం మంగళవారం నగరంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణ, జోన్ ఇన్‌చార్జ్ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి పాల్గొని సభ ఏర్పాట్లపై నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ చంద్రబాబు పాల్గొనే సభను విజయవంతం చేసేందుకు అని నియోజకవర్గాల ఇన్‌చార్జులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. కుటుంబ సాధికార సారథులు నియామకం, ఓటరు వెరిఫికేషన్‌లపై దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తాళ్లపాక రమేష్‌రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీదాటి రాధయ్య, కావలి, కోవూరు నియోజన వర్గాల ఇన్‌చార్జులు మాలేపాటి సుబ్బానాయుడు, పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, నేతలు బొమ్మి సురేంద్ర యాదవ్, బుల్లెట్ రమణ, రాచమల్లు శ్రీనివాసులరెడ్డి, తాళ్లపాక అనూరాధ, కొండూరు పాల్ శెట్టి, వేమిరెడ్డి పట్టాభిరామి రెడ్డి, జెన్ని రమణయ్య, దావా పెంచలరావు, పమిడి రవి కుమార్ చౌదరి, రాజానాయుడు, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.



సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న సోమిరెడ్డి

అమ్మో.. ప్రతిమా!

ఇసుక విక్రయాల్లో ఇదోరకం దోపిడీ. ఉచితంగా దొరికే ఇసుకకు ధర నిర్ణయించిన వైసీపీ ప్రభుత్వం ఓ సంస్థకు విక్రయించుకునే బాధ్యత అప్పగించింది. అయితే, సదరు సంస్థ నుంచి జిల్లా బాధ్యతలు తీసుకున్న వైసీపీకి చెందిన ఓ ప్రజప్రతినిధి 'బాట' పేరుతో బాదడం మొదటుపెట్టాడు. ప్రభుత్వ ధరతోపాటు అదనంగా రూ.750 వరకు వసూలు చేస్తున్నారు. పది రోజుల నుంచి ఈ దందా సాగుతున్నా అధికారులెవరూ నోరు మెదపడం లేదు. భవన నిర్మాణదారులపై ఆ భారం మోపలేని ట్రాక్టర్, టిప్పర్ల యజమానులు కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులపై తిరగడబడ్డారు. రెండురోజులుగా ఇసుక కొనుగోలు ఆపేశారు.

- ఇసుక అమ్మకాల్లో దోపిడీకి తెరలేపిన అధికార పార్టీ నేత!?
- బాట పేరుతో బాదేస్తున్నవైనం
- ఒక్కో లోడుకు సగటున రూ.750 వసూలు
- పది రోజుల్లోనే రూ.3 కోట్లకుపైగా దందా
- తిరగబడ్డ ట్రాక్టర్, టిప్పర్ల యజమానులు
- ఇసుక కొనుగోలు ఆపేసి నిరసన
- ఈ భారం తమపై పడటంతో వైసీపీపై దుమ్మెత్తిపోస్తున్న ప్రజలు

నెల్లూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు ఇసుక కష్టాలు తప్పడం లేదు. రోజుకో కొత్త విధానంతో వినియోగదారులు దోపిడీకి గురవుతునే ఉన్నారు. నిర్మాణ రంగంపై ఆధారపడిన వేలాది తాపీమేస్త్రీ కుటుంబాలు ఉపాధి కోల్పోతున్నాయి. ట్రాన్స్‌పోర్టర్లు అప్పుల కంతులు చెల్లించలేక దివాలా తీస్తున్నారు. ఇది చాలదన్నట్లు కొత్తగా రీచ్‌లను కైవసం చేసుకున్న ప్రతిమ సంస్థ డైరెక్టుగా ప్రజలను బాదడం మొదలు పెట్టింది. ప్రభుత్వం నిర్ణయించిన ధరతోపాటు 'బాట' పేరుతో మామూళ్లు వసూలు చేస్తున్నారు. ఒక టన్ను ఇసుకపై ప్రభుత్వం రూ.350 వసూళ్లు చేస్తుంటే, కాంట్రాక్ట సంస్థ దానికి అదనంగా ఒక లోడు ఇసుకకు సగటున రూ.750 చొప్పున వసూలు చేస్తోంది. రీచ్‌ల వద్ద రోడ్ల మరమ్మతుల పేరుతో పది రోజులుగా ఈ దోపిడీ జరుగుతోంది.

● లోడుకు సగటున రూ.750

ప్రభుత్వం ఇసుక ధరను నిర్ణయించింది. ఆ ధరకే విక్రయించాలనే నిబంధనతో ప్రతిమ అనే సంస్థకు ఇసుక రీచ్‌లను లీజుకు ఇచ్చింది. ఆ సంస్థ తరఫున జిల్లా పరిధిలోని రీచ్‌ల నిర్వహణ బాధ్యతను జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యే తీసుకున్నారు. రీచ్‌లో ఇసుక విక్రయాలు జరపడానికి అవసరమైన సిబ్బందిని ఆయనే నియమించారు. అన్ని సెట్ చేసుకున్న తరువాత ఇటీవల ఇసుక అమ్మకాలు మొదలుపెట్టారు. తొలిరోజు ప్రభుత్వం నిర్ణయించిన ధర మేరకే డబ్బులు వసూళ్లు చేశారు. మరుసటి రోజు నుంచి కొత్త వసూళ్లు మొదలు పెట్టారు. ప్రధాన రహదారుల నుంచి రీచ్‌ల వద్దకు రోడ్లు నిర్మించాలనే సాకుతో ప్రతి ఇసుక రవాణా వాహనంపై ట్రిప్పునకు అదనంగా 500 నుంచి 1500 రూపాయల వరకు వసూళ్లు చేయడం మొదలు పెట్టారు. అంటే ట్రాక్టరుకు రూ.500, టిప్పరుకు 1500, పెద్ద లారీలకు 2వేలు చొప్పున వసూళ్లు మొదలు పెట్టారు. సరాసరిని లోడు ఇసుకకు రూ.750 వసూలు చేస్తున్నారు.

● కొనుగోళ్లు బంద్

రీచ్‌ల వద్ద రోడ్ల మరమ్మతుల పేరుతో మొదలైన ఈ దోపిడీ పది రోజులైనా ఆగకపోవడంతో ట్రాన్స్‌పోర్టర్లు తిరుగుబాటు ప్రకటించారు. రోడ్ల మరమ్మతుల కోసం ఒక రోజు వసూళ్లు చేసి వదిలేస్తారని అనుకుంటే పది రోజులైనా దందా ఆగకపోవడంతో వారంతా తిరగబడ్డారు. జిల్లా పరిధిలోని పల్లెపాడు సహా అన్ని రీచ్‌లలో సోమ, మంగళవారాల్లో ఇసుక కొనుగోళ్లు బంద్ చేశారు.

● పట్టించుకోని యంత్రాంగం

రీచ్‌ల వద్ద అదనపు వసూళ్లపై ట్రాన్స్‌పోర్టర్లు, వినియోగదారులు మైనింగ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. జిల్లా మైనింగ్ శాఖ అధికారులు రాష్ట్ర మైనింగ్‌శాఖ అధికారులకు ఈ విషయం తెలియజేశారు. అయినా అక్కడి నుంచి స్పందన లేదు. ఇక్కడ అధికారుల్లోనూ చలనం లేదు. అంతా తెలుకుట్టిన దొంగల్లా మౌనంగా దోపిడీకి పరోక్ష సహకారం అందిస్తున్నారని ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు.

10 రోజులు.. రూ.3 కోట్లు?

జిల్లాలో మొత్తం ఆరు ఇసుక రీచ్‌లు ఉన్నాయి. ఒక్కో రీచ్ నుంచి ట్రాక్టర్లు, లారీలు, టిప్పర్లు అన్నీ కలిపి రోజుకు సుమారుగా 700 నుంచి 800 లోడ్ల ఇసుక విక్రయాలు జరుగుతున్నాయి. ట్రాక్టరు, లారీ, టిప్పర్లకు అన్నింటికి కలిపి సగటున ఒక్కో లోడుపై అదనంగా 750 రూపాయలు చొప్పున వసూళ్లు చేస్తున్నట్లు అంచనా. ఈ లెక్కన రీచ్‌లు పునఃప్రారంభమైన పది రోజుల కాలంలో ట్రాన్స్‌పోర్టర్ల నుంచి సుమారుగా రూ.3 కోట్లు అదనంగా దండుకున్నారు. పరోక్షంగా ఈ భారం ఇసుక కొనుగోలు చేస్తున్న భవన నిర్మాణదారులపై పడుతోంది. రీచ్‌ల వద్ద వసూళ్లు చేస్తున్న అదనపు ధరను ట్రాన్స్‌పోర్టర్లు వినియోగదారుల నుంచి వసూళ్లు చేస్తున్నారు.





అట్టహాసంగా లోకేష్ జన్మదిన వేడుకలు

- నెల్లూరులో దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ


కేక్ కట్ చేస్తున్న సోమిరెడ్డి, నారాయణ తదితరులు

నెల్లూరు (వైద్యం) జనవరి 23 : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నెల్లూరులోని ఆ పార్టీ కార్యాలయం లో మంగళవారం జరిగాయి. టీడీపీ నేత వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు పొంగూరు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డిలు పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం దివ్యాంగులకు బ్యాటరీతో కూడిన ట్రై సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ గతంలో మంత్రిగా ఉన్నప్పుడు పంచాయతీలను అభివృద్ధి చేసిన ఘనత లోకేష్‌కే దక్కుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా సర్వనాశనం చేసిందని దుయ్యబట్టారు. 2024లో టీడీపీ విజయం సాధించడం ఖాయమని, చంద్రబాబు, లోకేష్‌లు సుపరిపాలన అందిస్తారని వెల్లడించారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ తాతకు తగ్గ మనవడిగా, తండ్రికి తగ్గ తనయుడిగా లోకేష్ మంచిపేరు తెచ్చేకోవాలని ఆకాంక్షించారు. అజీజ్ మాట్లాడుతూ రాష్ట్రానికి లోకేష్ అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ అధికార పక్షం విమర్శలను తిప్పికొట్టి యువగళాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు మామిడాల మధు, ఆనం రంగమయూర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● ఫైరింగ్‌లో ప్రతిభకు ప్రశంసలు

నెల్లూరు (క్రైం) : ఆమంచర్లలోని ఫైరింగ్ రేంజ్‌లో మంగళవారం నిర్వహించిన ఫైరింగ్ సాధనలో ప్రతిభ కనపరచిన ఇన్‌స్పెక్టర్లకు ఎస్పీ ప్రశంసా పత్రాలు అందజేశారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన కలిగిరి, పొదలకూరు, ఉదయగిరి సీఐలు ఎండీ ఫిరోజ్, ఆర్ రాంబాబు, వి గిరిబాబులకు ప్రశంసా పత్రాలు దక్కాయి.

పెంచలకోనలో ఎమ్మెల్యే ఆనం పూజలు


పెంచలస్వామికి నమస్కరిస్తున్న ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి

రాపూరు(డక్కిలి), జనవరి 23 : వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి మంగళవారం నృసింహ స్వామిని దర్శించుకున్నారు. ఆలయలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారి గుడికి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయన్ను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. కొంతసేపు స్వామి వారి సన్నిధిలో గడిపిన ఆనంను కలువాయి మండలానికి చెందిన టీడీపీ నాయకులు బుజ్జినాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు.

ప్రయాణికులకు అనుకూలంగా బస్సులు నడుపుతాం : డీఎం

రాపూరు(డక్కిలి), జనవరి 23 : ప్రయాణికులకు అను కూలంగా ఉండేలా రాపూరు డిపో నుంచి బస్సులను నడుపుతామని ఆర్టీసీ డీఎం అనిల్‌కుమార్ తెలిపారు. మంగళవారం నిర్వహించిన డయిల్ యువర్ డీఎంలో ఆయన ప్రయాణికుల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. పెనుబర్తి నుంచి రాపూరుకు మధ్యాహ్నం 3 గంటలకు నడిచే సర్వీసును 4 గంటల సమయంలో నడిపితే స్కూలు పిల్లలకు అనుకూలంగా ఉంటుందని ఆ ప్రాంత వాసులు తెలిపారు. రాపూరు-నెల్లూరు మధ్య బస్సు సర్వీసులను పెంచాలని కోరారు. ఉదయం 7 గంటలకు నెల్లూరు నుంచి పెంచలకోనకు అదనంగా బస్సు నడపాలని పలువురు విజ్ఞప్తి చేశారు. వీటన్నిటిని పరిశీలిస్తామని డీఎం తెలిపారు.

చిన్నపాటి గొడవలకే హత్యాయత్నం కేసులా ? : బీజేపీ

వెంకటాచలం, జనవరి 23 : గ్రామాల్లో చిన్నచిన్న గొడవలు జరిగితే అధికార పార్టీ నాయకులు చెప్పారని , పోలీసులే స్వయంగా అమాయకులపై హత్యాయత్నం వంటి తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని బీజేపీ మండలాధ్యక్షుడు కుంచి శ్రీనివాసులు యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. నాలుగు రోజుల కిందట నిడిగుంటపాళెంలో చిన్న గొడవ జరిగితే బీజేపీ సానుభూతిపరులపై సీఐ హత్యాయత్నం కేసు బనాయించారని పేర్కొన్నారు. వారిని కోర్టులో హాజరు పరచకుండా మూడురోజులపాటు పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించి కొట్టారని తెలిపారు. విషయం తెలిసి వారి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు వెళ్లి సీఐని ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగారని తెలిపారు. రిమాండ్ విధించాలంటూ కోర్టులో హాజరు పరిస్తే రిమాండ్‌ను కోర్టు తిరస్కరించిందన్నారు. దీన్ని బట్టి చూస్తూ పోలీసుల పనితీరు ఎలా ఉందో అర్థమవుతుందన్నారు. వెంటనే సీఐపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

ఏఎస్ పేట దర్గా హుండీల ఆదాయం రూ.1.15 కోట్లు


హుండీల సొమ్ములు లెక్కిస్తున్న దర్గా సిబ్బంది

ఏఎస్‌పేట, జనవరి23: నాలుగు రోజులుగా లెక్కిస్తున్న ఏ ఎస్‌పేట దర్గాలోని 9 హుండీల లెక్కింపు మంగళవారం సాయంత్రానికి పూర్తయింది. హుండీల ద్వారా దర్గాకు రూ. 1,15,12,953 నగదు, 15 గ్రాముల బంగారం, ఐదు కేజీలు వచ్చిందని ఈవో హసేన్ తెలిపారు.మిగిలిన 8 హుండీల లెక్కింపును రెండు,మూడు రోజుల్లో పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

పాత పెన్షన్ పునరుద్ధరణకు నేటి నుంచి పోరాటం : యూటీఎఫ్


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

నెల్లూరు (విద్య), జనవరి 23 : పాత పెన్షన్ పథకం (ఓపీఎస్) సాధనకు పోరాటాలు చేపడుతున్నట్లు యూటీఎఫ్ నేతలు ప్రకటించారు. నెల్లూరులోని ఆ యూనియన్ జిల్లా కార్యాలయంలో మంగళవారం నిరసన కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ నవకోటేశ్వరరావు మాట్లాడుతూ పాత పెన్షన్ సాధనలో భాగంగా బుధవారం నెల్లూరులో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడుతున్నామని చెప్పారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో గురువారం కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని, 28వతేదీన రాజమండ్రిలో నినదిద్దాం పేరుతో భారీ సభను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సభకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధ్యాయులు హాజరవుతారన్నారు. అనంతరం 31వతేదీ నుంచి ఫిబ్రవరి 3వతేదీ వరకు కలెక్టరేట్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేపడతామన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 30శాతం ఐఆర్ ప్రకటించడంతోపాటు పీఆర్సీ విధివిధానాలను రూపొందించాలని, పీఎఫ్, ఏపీజీఎల్ఐ లోన్లు, డీఏ అరియర్స్, పీఆర్సీ అరియర్స్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వీవీ శేషులు, ప్రధాన కార్యదర్శి జీవీ చలపతిశర్మ, ఉపాధ్యక్షుడు ఎంసీ అచ్చయ్య, కోశాధికారి ఏ మురళీధర్‌రావు, కార్యదర్శులు ఎన్ సురేంద్రబాబు, కే నాగిరెడ్డి, ఎస్ సుబ్రహ్మణ్యం, ఎస్‌కే రియాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	110
లేయర్ లైవ్	85
స్కిన్ చికెన్	200
స్కిన్‌లెస్	220
లేయర్	145

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ. 5963
వెండి కిలో ధర	రూ. 72,400
వెండి ఒక గ్రాము	రూ. 74.40

రేపు జాబ్ మేళా

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), జనవరి 23: జిల్లా ఉపాధి కార్యాలయంలో గురువారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కేవీ రామాంజనేయులు ఓ ప్రకటనలో తెలిపారు. అపోలో హాస్పిటల్స్ నందు ఫార్మశీలో పనిచేసేందుకు ఫార్మసిస్ట్, ఫార్మశీ అసిస్టెంట్స్ కొరకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. ఫార్మసిస్ట్ పోస్టుకు బీ ఫార్మశీ, డీ ఫార్మశీ, ఎం ఫార్మశీ విద్యార్హత కలిగి ఉండాలని, ఫార్మశీ అసిస్టెంట్ పోస్టుకు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ విద్యార్హత ఉండాలన్నారు. ఎంపికైన వారికి ఉచిత భోజనము, వసతి సౌకర్యాలు కల్పిస్తారని నెల్లూరు, చెన్నైలో పోస్టింగ్ ఇస్తారని పేర్కొన్నారు. శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్‌లో మార్కెటింగ్, రికవరీ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు డిగ్రీ అర్హత కలిగి 28 ఏళ్ల వయసు కలిగిన వారు అర్హులని తెలిపారు. ఆసక్తి గలవారు ఉదయం 10.30 గంటలకు హాజరు కావాలని కోరారు.

ఎన్నికల కోడ్ వస్తోంది...

బిల్లులు ఎప్పుడిస్తారు ?

- కాంట్రాక్టర్లు పనులకు రాకుంటే ఒప్పించి చేయించాం
- ఇప్పటి వరకు ఇవ్వలేదు.. ఇంకెప్పుడిస్తారు ?
- జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో జడ్పీటీసీ సభ్యుల ఆవేదన


మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

నెల్లూరు (జడ్పీ), జనవరి 23: 'జగనన్న లేఅవుట్లు చదును చేసి ఏళ్లు గడిచాయి.. మళ్లీ ఎన్నికల కోడ్ వస్తోంది.. తాము చేసిన పనులకు బిల్లులు ఎప్పుడు ఇస్తారు.' అని జడ్పీటీసీ సభ్యులు అధికారులను నిలదీశారు. జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ సమావేశం జడ్పీ సమావేశ మందిరంలో మంగళవారం జరిగింది. సమావేశంలో మర్రిపాడు జడ్పీటీసీ మల్లు సుధాకర్‌రెడ్డి, కలువాయి జడ్పీటీసీ అనిల్‌రెడ్డి, కొండాపురం జడ్పీటీసీ వెంకటరావు తదితరులు మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్లు ఇచ్చేందుకు జగనన్న లేఅవుట్లను కేటాయించారని, ఆ లేవుట్లను చదును చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవటంతో తాము వారిని ఒప్పించి పనులు చేయించామని పేర్కొన్నారు. పనులు జరిగి ఏళ్లు గడుస్తున్న ఇంతవరకు వారికి బిల్లులు మంజూరు కాలేదన్నారు. ప్రతి సమావేశంలో తాము అడుగుతున్నా ఫలితం ఉండడం లేదన్నారు. కాంట్రాక్టర్లు తమ చుట్టూ తిరుగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వారికి తాము ఏమని సమాధానం చెప్పాలని అధికారులను నిలదీశారు. ఎన్నికల కోడ్ వస్తున్నందున బిల్లులు ఇంకెప్పుడు ఇస్తారని వారు ప్రశ్నించారు. హౌసింగ్ ఎండీతో మాట్లాడి సమాధానం చెప్పాలని వారు కోరారు. జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ స్పందిస్తూ హౌసింగ్ ఎండీతో మాట్లాడి త్వరలో బిల్లులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామాల్లో రోడ్ల పనులకు టెండర్లు పిలిచినా పనులు ప్రారంభించలేదని పలువురు జడ్పీటీసీ ఆందోళన వ్యక్తం చేశారు.

● ఎన్‌వోసీ ఇవ్వకుంటే ధర్నా : అరుణమ్మ

నెల్లూరు రూరల్ పరిధిలోని పొట్టేపాళెంలో సచివాలయ భవనానికి ఇరిగేషన్ స్థలాన్ని కేటాయించాలని ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డితో కలసి తాను కలెక్టరును కోరానని చైర్‌పర్సన్ అరుణమ్మ తెలిపారు. ఎన్‌వోసీని ఇవ్వాలని కలెక్టరు ఆదేశించి 15 రోజులు గడుస్తున్నా ఇంతవరకు ఇరిగేషన్ అధికారులు స్పందించలేదని ఆమె పేర్కొన్నారు. బుధవారం సాయంత్రంలోగా ఎన్‌వోసీ ఇవ్వకపోతే కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తానని ఆమె తెలిపారు. అలాగే చింతారెడ్డిపాళెంలో విద్యుత్ తీగ తెగి తీవ్రంగా గాయపడిన సునీల్ అనే వ్యక్తి కుటుంబానికి విద్యుత్ శాఖ ద్వారా రూ.5లక్షలు నష్ట పరిహారాన్ని అందించటం ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చిరంజీవి, పలువురు జడ్పీటీసీలు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీబీఏ, బీసీఏ అడ్మిషన్ల

నూతన మార్గదర్శకాలు రద్దు చేయాలి

- వీఎస్‌యూ ఎదుట కళాశాలల సంఘం ఆందోళన


ఉపకులపతికి వినతిపత్రం ఇస్తున్న నేతలు

నెల్లూరు (విద్య)/ వెంకటాచలం, జనవరి 23 : బీబీఏ, బీసీఏ కోర్సులను రాష్ట్ర పరిధి నుంచి తప్పించి ఏఐసీటీఈ పరిధిలోకి తీసుకువచ్చే నూతన మార్గదర్శకాలను వెంటనే రద్దు చేయాలని అన్ ఎయిడెడ్, డిగ్రీ, పీజీ కళాశాలల అసోసియేషన్ నేతలు డిమాండ్ చేశారు. ఏఐసీటీఈ మార్గదర్శకాలను వ్యతిరేకిస్తూ మంగళవారం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు డాక్టర్ ఆర్‌వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ బీబీఏ, బీసీఏ కోర్సుల నిర్వహణలో ఏఐసీటీఈ తీసుకువచ్చిన నిబంధనలతో ప్రైవేట్, డిగ్రీ కళాశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్ డిగ్రీ కళాశాలలకు 30 ఏళ్ల లీజు అగ్రిమెంట్, 20వేల స్క్వేర్ ఫీట్ బిల్డింగ్ ఉండాలంటూ నూతన నిబంధనలు తీసుకురావడం సరికాదన్నారు. ఈ మార్గదర్శకాలతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రైవేట్ డిగ్రీ కళాశాలల నిర్వహణ కష్టతరమవుతుందన్నారు. అనంతరం వర్సిటీ వీసీ సుందరవల్లికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రాజ్‌కుమార్ చౌదరి, కార్యదర్శి మనోహర్‌రెడ్డి, సభ్యులు వెంకట రెడ్డి, శివసాకేత్ తదితరులు పాల్గొన్నారు.

'ఆసరా' నిధులు విడుదల



మెగా చెక్కును విడుదల చేస్తున్న మంత్రి కాకాణి

నెల్లూరు(హరనాథపురం), జనవరి 23 : వైఎస్‌ఆర్ ఆసరా పథకం కింద నాల్గవ విడత రుణమాఫీ నిధులను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనంతపురం జిల్లా ఉరవకొండ నుంచి మంగళవారం విడుదల చేశారు. నెల్లూరులోని కలెక్టరేట్ తిక్కన భవన్ నుంచి రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు మెగా చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో 4వ విడతలో 34,443 పొదుపు సంఘాల్లోని 3,29,846 మంది పొదుపు మహిళల ఖాతాల్లో రూ.270.54 కోట్లు జమచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ స్రవంతి, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, మెప్మా పీడీ రవీంద్ర పాల్గొన్నారు.

బకాయిల కోసం మూడు దశల పోరాటం : బీటీఏ



నల్ల రిబ్బన్లతో ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులు

నెల్లూరు (విద్య), జనవరి 23 : దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ మూడు దశల పోరాటం చేపడుతున్నట్లు బీటీఏ నేతలు తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం మండల తహసీల్దారు, ఎంఈవో కార్యాలయాల ఎదుట ఆందోళన చేపట్టారు. సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు మణి సుబ్బు, మాసా ప్రసాద్ మాట్లాడుతూ ఎంతోకాలంగా తమకు బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. ఇప్పటికే పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోకపోవడంతో ఆందోళనకు సిద్ధమయ్యాయమన్నారు. బుధవారం డివిజన్ స్థాయిలో ఆందోళనలు చేపట్టి, ఈ నెల 28న కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన, ఫిబ్రవరి 5న విజయవాడలో మహాధర్నా చేపడతామని హెచ్చరించారు. మంగళవారం నుంచి అందరం నల్లరిబ్బన్లతో విధులకు హాజరవుతున్నామని తెలిపారు. అనంతరం రెవెన్యూ అధికారి నిర్మలానంద బాబా, ఎంఈవో కే భిక్షాలుకు వినతి పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో బీటీఏ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పళ్లం వేణుగోపాల్, కార్యదర్శి కోనేటి తిరుపతయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి కోలా కిరణ్‌కుమార్, నగరాధ్యక్షుడు షేక్ ఖాజా రహమతుల్లా, ప్రధాన కార్యదర్శి తలారి మల్లికార్జున్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ పెంచల ప్రసాద్, మహిళా కార్యదర్శి వాణిశ్రీ పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల అధ్యాపకులకు శిక్షణ

నెల్లూరు (విద్య), జనవరి 23 : జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల అధ్యాపకులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నెల్లూరులోని డీకేడబ్ల్యూ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీ గిరి మాట్లాడుతూ కళాశాలల విద్యాశాఖ ఆదేశాల మేరకు యూనిసెఫ్ సహకారంతో అధ్యాపకులకు సీక్ అండ్ సెల్ శిక్షణ కార్యక్రమాన్ని ఆ శాఖ రాష్ట్ర కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ వర్చువల్‌గా ఆవిష్కరించారని తెలిపారు. సెల్ఫ్ డైరెక్టెడ్ ఎమోషనల్ లెర్నింగ్ ఫర్ సింపథీ అండ్ కైండ్‌నెస్ అండ్ సోషల్ ఎమోషనల్ లెర్నింగ్ అనే అంశంపై మూడు రోజులు శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని 9 ప్రభుత్వ కళాశాలల అధ్యాపకులకు ఈ అంశంపై ప్రత్యేక శిక్షణ అందిస్తారన్నారు. డాక్టర్ సువర్ణ, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ కోటేశ్వరరావు, వీ గోపాలకృష్ణలు మాస్టర్ ట్రైనర్స్‌గా వ్యవహరిస్తారని చెప్పారు. ప్రతిరోజూ 60 మంది అధ్యాపకులకు వివిధ అంశాలపై శిక్షణ ఇస్తారని తెలిపారు. నూతన విద్యావిధానాన్ని అనుసరించి విద్యా ప్రమాణాలు పెంపొందించే లా తర్ఫీదునిస్తామన్నారు. దీనిని అందరూ సద్వినియోగం చేసుకుని, విద్యార్థులను సుమున్నతంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఏవీ రమణరావు, పీఆర్వో జోజి, సిబ్బంది పాల్గొన్నారు.

కమనీయం రంగనాథుడి కల్యాణం


ఉడయవర్లు దేవస్థానంలో రంగనాథ స్వామి కల్యాణం

నెల్లూరు (సాంస్కృతికం), జనవరి 23 : నగరంలోని నవాబుపేట ఉడయవర్లు ఆలయంలో మంగళవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామి కల్యాణం కనుల పండువగా జరిగింది. రాష్ట్ర దేవదాయ శాఖ ఆదేశాల మేరకు సనాతన హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. రంగనాథ ఆలయం చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, ధర్మకర్తలు, ఆలయ ఈవో డబ్బుగుంట వెంకటేశ్వర్లు, ఉడయవర్లు దేవస్థానం చైర్మన్ పల్లాప్రోలు రామకృష్ణమాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం


రాయాజీ వీధి రామాలయంలో శివపార్వతులు కళ్యాణం

నెల్లూరు (సాంస్కృతికం), జనవరి 23 : నగరంలోని రాయాజీవీధి అంజనేయస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం మంగళవారం రాత్రి ఘనంగా జరిగింది. భక్తుల వద్దకు భగవంతుడు అనే కార్యక్రమంలో భాగంగా మూలస్థానేశ్వరస్వామి ఆలయం ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది.

భక్తిశ్రద్ధలతో కాత్యాయనీ వ్రతం

రాజరాజేశ్వరి ఆలయంలో మంగళవారం రాత్రి సామూహిక కాత్యాయనీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఆలయ ప్రధాన అర్చకుడు రఘురామశర్మ, వేద పండితుడు వెంకట రామకృష్ణశర్మ, చైర్మన్ రత్నం జయరామ్, ఏసీ శ్రీనివాసులురెడ్డి, భక్తులు పాల్గొన్నారు.


రాజరాజేశ్వరి ఆలయంలో కాత్యాయనీ వ్రతం

అంగన్‌వాడీల సంబరాలు


సీఐటీయూ నేతలకు మిఠాయిలు తినిపిస్తున్న అంగన్‌వాడీలు

నెల్లూరు (వైద్యం), జనవరి 23 : అంగన్‌వాడీల డిమాండ్లు నెరవేర్చేందుకు ప్రభుత్వం సమ్మతించడంతో ఉద్యమకారులు మంగళవారం నెల్లూరులో సంబరాలు చేసుకున్నారు. సోమవారం రాత్రి ప్రభుత్వంతో జరిపిన చర్చలు ఫలించడంతో సమ్మెను విరమించారు. కలెక్టరేట్ వద్ద విజయోత్సవం జరుపుకున్నారు. తమ సమ్మెకు మద్దతుగా నిలిచిన సీఐటీయూ నేతలకు అంగన్‌వాడీ సిబ్బంది మిఠాయిలు తినిపించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె విజయవంతం అయిందన్నారు. ఇదే పోరాట స్ఫూర్తిని రానున్న కాలంలోనూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, సీఐటీయూ నాయకులు నాగేశ్వరరావు, బత్తల కిష్టయ్య, కొండా ప్రసాద్, కిన్నెర కుమార్, అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సుజాతమ్మ, షేక్ రెహానాబేగం, రజని, సంపూర్ణమ్మ, రత్నమ్మ, మల్లమ్మ, రమాదేవి, కల్పన, ఉష, వెంకటకుమారి, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా 42 రోజులు జరిపిన సమ్మె జిల్లాలోనూ కొనసాగింది. పోలీసులు కాఠిన్యం చూపినా, ప్రభుత్వం ఎస్మా చట్టం ప్రయోగించినా అంగన్‌వాడీలు మొక్కవోని దీక్షతో వాటన్నిటిని ఎదుర్కొని నిలబడ్డారు.

డీసీఎంఎస్‌ను లాభాల బాటలో నడుపుతాం

- మహాజన సభలో చైర్మన్ వీరి చలపతిరావు



మహాజన సభలో మాట్లాడుతున్న చలపతిరావు

నెల్లూరు(హరనాథపురం), జనవరి 23 : రైతులకు ఉపయోగకరమైన వ్యాపారాలు చేస్తూ జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్)ని లాభాల బాటలో నడుపుతామని ఆ సొసైటీ చైర్మన్ వీరి చలపతిరావు తెలిపారు. మంగళవారం నెల్లూరులోని డీసీఎంఎస్ కార్యాలయంలో మహాజన సభ సమావేశం జరిగింది. చైర్మన్ మాట్లాడుతూ తమ సొసైటీ ద్వారా 2024-25 సంవత్సరానికి రూ.20 కోట్ల క్రిబ్కో, ఇఫ్కో ఎరువులను రైతులకు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు సరఫరా చేయడానికి నిర్ణయించామన్నారు. ఆత్మకూరులోని డీసీఎంఎస్ స్థలంలో నూతన భవంతి నిర్మించి బాడుగకు ఇస్తామన్నారు. నెల్లూరులోని పాత గోడౌన్ స్థానంలో నూతన కాంప్లెక్స్ నిర్మించడంగానీ, కల్యాణ మండపం, మాల్‌కు అద్దెకు ఇవ్వడంగానీ చేస్తామని చెప్పారు. డీసీఎంఎస్ కార్యాలయం కింద జనరిక్ మందుల దుకాణం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. ఈ సీజన్‌లో కలిగిరి, డీసీపల్లి పొగాకు కొనుగోలు కేంద్రాల్లో పొగాకు రైతులకు సబ్సిడీ కింద ఎరువులు సరఫరా చేయడానికి ఒంగోలు పొగాకు కేంద్రం ద్వారా అనుమతులు పొందామని తెలిపారు. ఎరువుల వ్యాపారాన్ని విస్తరిస్తున్నామని, దానితోపాటు ప్రొవిజన్ స్టోర్స్, సిమెంటు, స్టీలు వ్యాపారానికి చర్యలు తీసుకొంటామన్నారు. ఈ ఏడాది జరగనున్న ఎన్నికలకు ఎన్నికల సామగ్రిని తమ సొసైటీ ద్వారా సరఫరా చేయడానికి టెండర్లలో పాల్గొనడానికి పాలకవర్గం నిర్ణయించిందని చెప్పారు. అలాగే ఈ ఏడాది టపాసుల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. సంస్థలో పనిచేస్తున్న నిరంజన్‌రెడ్డి అనే వ్యక్తి సంస్థ డబ్బు రూ.4.95లక్షలను వాడుకున్నాడని, ఫిబ్రవరి ఆఖరులోగా ఆ నగదు చెల్లించకపోతే అతనిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ మహాజన సభలో డైరెక్టర్లు దాసరి భాస్కర్‌గౌడ్, ఖిల్జీ సలీమ్, గునపాటి సురేష్‌రెడ్డి, కాసారం రంగనాథం, గండవరం సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఊరూరా లోకేష్ జన్మదిన వేడుకలు


కావలి : కేక్ కట్ చేసి మాలేపాటికి తినిపిస్తున్న టీడీపీ శ్రేణులు


కందుకూరు : పారిశుధ్య కార్మికులకు దుస్తులు అందజేస్తున్న నళినీదేవి


ఆత్మకూరు : కేక్ కట్ చేస్తున్న టీడీపీ నేతలు, కార్యకర్తలు


వింజమూరు : బహుమతులు అందజేస్తున్న కాకర్ల సురేష్


ఉదయగిరిలో కేక్ కట్ చేస్తున్న చెంచలబాబు యాదవ్


జలదంకిలో..


అల్లూరు : కేక్ కటింగ్‌లో బీద గిరిధర్, తెలుగు యువత నేతలు


బిట్రగుంటలో కేక్ కట్ చేస్తూ...


అనంతసాగరంలో..


సీతారామపురంలో కేక్ తినిపిస్తూ..


కొండాపురంలో..


సంగంలో..

కావలి, జనవరి 23: యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుకలు మంగళవారం కావలి టీడీపీ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక టీడీపీ కార్యాయంలో పట్టణ, రూరల్ మండల నేతల నడుమ భారీ కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు తినిపించారు. అనంతరం ఏరియా వైద్యశాలలో రోగులకు రొట్టెలు, పండ్లు పంచి పెట్టారు. కార్యక్రమం లో టీడీపీ నేతలు మన్నవ రవిచంద్ర, గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతి బాబూరావు, పోట్లూరు శ్రీనివాసులు, బొట్లగుంట శ్రీహరినాయుడు, కాకి ప్రసాద్, ఆవుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అల్లూరు : స్థానిక కావలి రోడ్డు వద్ద నారా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీడీపీ నేత బీద గిరిధర్ తెలుగు యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి అభిమానులు, నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి శ్రీనివాసులు రెడ్డి, తోట శ్రీహరి, పెనుమల్లి శ్రీనివాసులు రెడ్డి, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, బుల్లా కృష్ణారెడ్డి, అరగల రమణయ్య, కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

కొండాపురం : నారా లోకేష్ జన్మదిన వేడుకలను టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ మామిళ్లపల్లి ఓంకారం ఆధ్వర్యంలో కేకును కట్‌చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు యారవ క్రిష్ణయ్య, పోలినేని రమేష్, కుంకు మోహనరావు, నర్రా చెంచునాయుడు, వల్లూరు వెంకటేశ్వర్లు, నర్రా నారాయణ, బద్దిపూడి మాచర్ల పాల్గొన్నారు.

జలదంకి : నారా లోకేష్ జన్మదిన వేడుకలు స్థానిక టీడీపీ కార్యాలయం లో ఘనంగా జరిగాయి. భారీ కేక్ కట్‌చేసి కార్యకర్తలు, అభిమానులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు పీ.మధుమోహన్‌రెడ్డి, వంటేరు జయచంద్రారెడ్డి, పీ.భాస్కర్‌రెడ్డి, పీవీ.రమణయ్య, పీ.పెంచలయ్య నాయుడు, కె.వినోద్‌నాయుడు, మాదిరెడ్డి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలిగిరి : స్థానిక టీడీపీ కార్యాలయంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు బిజ్జం కృష్ణారెడ్డి, కాకు మహేష్, ఊసా మాల్యాద్రి, కల్లూరు చంద్రమౌళి, కట్టా వెంకటేశ్వర్లు, కర్నాటి ప్రభాకర్, స్వర్ణ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

బిట్రగుంట : స్థానిక టీడీపీ కార్యాలయంలో మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు ఆధ్వర్యంలో నారాలోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నేతలు కోటా వెంకారెడ్డి, సుధీర్‌బాబు, కోడూరు వెంకటేశ్వర్లురెడ్డి, కాండ్ర రఘురామ్‌నాయుడు, ఎర్రం వేంకటేశ్వర్లురెడ్డి, దొడ్ల అంజయ్యయాదవ్, అన్నంగి ఆదిశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు : లోకేష్ జన్మదిన వేడుకలను ఆపార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. టీడీపీ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. నాగేశ్వరరావు ఆర్థిక సహాయంలో పలువురు చిరువ్యాపారులకు తోపుడు బండ్లు అందజేశారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నా యకులు దామా మల్లేశ్వరరావు, జనిగర్ల నాగరాజు, ముచ్చు శ్రీను, గోచిపాతల మోషే, చిలకపాటి మధు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాదు పాల్గొన్నారు.

● టీడీపీ మహిళా నాయకురాలు ఉన్నం నళినీదేవి ఆధ్వర్యంలో లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పొడపాటి నరసింహం, పొడపాటి రాములు తదితరులు పాల్గొన్నారు.

● నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ కార్యాలయంలో లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, రాజేష్ అభిమానులు కేకు కట్ చేసి పంచిపెట్టారు.

సంగం : నారా లోకేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మంగళవారం స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో టీడీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీ శ్రీనివాసులు యాదవ్, బాణా శ్రీనివాసులురెడ్డి, కే కరుణాకర్‌రెడ్డి, షేక్ బాబు, వెంకటేశ్వర్లు యాదవ్, శ్రీని వాసచౌదరి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అలాగే వెంకటేశ్వరపురంలోని లాంకో ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో టీడీపీ వైద్య విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ సిరాజ్ కేక్ కట్ చేశారు. అనంతరం పండ్లు, రొట్టెలు, భోజనం పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ వీఎల్ నారాయణరావు, శ్రీహరి, ఖాజామొహిద్దీన్, రామ్మూర్తి, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

సీతారామపురం : నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా సీతారామపురం బస్టాండ్ సెంటర్‌లో మంగళవారం టీడీపీ నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సర్పంచి భాగ్యకుమారి, నాయకులు వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, పిడుగు రమేష్, జాషువా, చంద్రారెడ్డి, పెద్దగౌసు, జయరాములు పాల్గొన్నారు.

అనంతసాగరం : నారా లోకేష్ జన్మదినం సందర్భంగా టీడీపీ శ్రేణులు మంగళవారం మండలంలోని శంకరనగరంలో కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు శాఖమూరి వెంకటేశ్వర్లునాయుడు, కమ్మ ప్రభాకర్‌నాయుడు, కార్తీక్ చౌదరి, మాజీ సర్పంచి వెంకటసుబ్బమ్మ, మహేష్ నాయుడు పాల్గొన్నారు.

ఆత్మకూరు : యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుకలను మంగళ వారం టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బీఎస్ఆర్ సెంటర్ నిర్వహించిన వేడుకల్లో టీడీపీ నేతలు కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. భారీగా బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు తుమ్మల చంద్రారెడ్డి, సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కర్‌రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు. పులిమి శైలజారెడ్డి, కౌన్సిలర్ షేక్ గౌస్‌బాష, శ్రీకాంత్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి : స్థానిక బస్టాండ్ సెంటర్‌లో మంగళవారం నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెంచలబాబు యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో నాయకులు బయన్న, కలివెల జ్యోతి, మాబాషా, ఖాన్‌సా, సురేష్, అబిద్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌పేట : స్థానిక బస్టాండ్ సెంటర్‌లో మంగళవారం యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుకలను మండల టీడీపీ అధ్యక్షుడు అబ్బూరి రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.లోకేష్ ఆరోగ్యంగా ఉండాలని,భవిష్యత్‌లో ఉన్నత పదవులు చేపట్టాలని ఖాజా నాయబ్ రసూల్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు డాక్టర్ షేక్ ఖాజామియా, మాజీ వైస్ ఎంపీపీ దేవరాల హజరత్తయ్య,వాకిచర్ల వీర ప్రతాప్,యస్థాని, కలాం, సుధాకర్‌రెడ్డి, నజీర్, షఫీ,జనసేన నేత అక్బర్ తదితరులు పాల్గొన్నారు.


ఏఎస్ పేట దర్గాలో ప్రార్థనలు చేస్తున్న టీడీపీ నాయకులు

వింజమూరు : పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం నారా లోకేష్ జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షుడు గొంగటి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్‌లు కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు దంతులూరి వెంకటేశ్వరరావు, గూడా నరసారెడ్డి, కొండపల్లి వెంకటేశ్వరనాయుడు, చావా మహేంద్ర, మహబూబ్‌బాషా, తిరుపతాచారి, వేములపాటి మాల్యాద్రి, వాసు తదితరులు పాల్గొన్నారు.

● మండలంలోని బొమ్మరాజుచెరువులో ఉన్న కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం ప్రాంగణంలో లోకేష్ జన్మదిన వేడుకలను నియోజకవర్గ టీడీపీ నాయకులు, కాకర్ల ట్రస్టు అధినేత కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యువత సమక్షంలో భారీ కేక్ కట్ చేశారు. అనంతరం సంక్రాంతి వేడుకల్లో భాగంగా నిర్వహించిన క్రీడల పోటీల విజేతలకు సురేష్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల టీడీపీ కార్యకర్తలు, క్రీడాకారులు, ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కలువాయి : యువనేత నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కలువాయిలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు వేడుకలు నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గడ్డం కిషోర్‌రెడ్డి, సోమయ్య యాదవ్, తిప్పిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రామనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కలువాయిలో..

రేపు గ్రామసభలు నిర్వహించాలి

ఉదయగిరిరూరల్, జనవరి 23: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గురువారం గ్రామసభలు నిర్వహించాలని ఈవోపీఆర్డీ మల్లికార్జున తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ప్రణాళికలు తయారుచేసి ఈనెల 31లోపు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు సమన్వయంతో పనిచేయాలన్నారు. మార్చిలోపు నూరుశాతం ఇంటిపన్నులు వసూలు చేయాలని కోరారు.

నూరుశాతం లక్ష్యాలు సాధించాలి

ఉదయగిరిరూరల్, జనవరి 23: మండలంలో జరుగుతున్న కులగణన సర్వేకు సంబంధించి నూరుశాతం లక్ష్యాలు సాధించాలని ప్రత్యేకాధికారి తోట శ్రీనివాసులు అన్నారు. మంగళవారం వెంగళరావునగర్, తిరుమలాపురం సచి వాలయాల పరిధిలో జరుగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటి వరకు కేవలం 40శాతం మాత్రమే సర్వే చేపట్టామన్నారు. ఈనెలాఖరులోపు లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. అలాగే నేలటూరులోనూ ప్రత్యేకాధికారి బీ శ్రీనివాసులు సర్వేను పరిశీలించారు. సిబ్బందికి సూచనలు ఇచ్చారు.

నేడు జాతీయ సెమినార్

ఉదయగిరిరూరల్, జనవరి 23: స్థానిక మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జంతుశాస్త్ర విభాగంలో జాతీయ స్థాయి సెమినార్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బలక్ష్మమ్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ నాగేంద్రప్రాద్ తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ బయో టెక్నాలజీ ఇన్‌హెల్త్‌కేర్, అగ్రికల్చర్, ఇన్సెక్ట్స్ అండ్ ఇన్నోవేషన్ అనే అంశంపై సెమినార్ జరుగుతుందన్నారు. ముఖ్య అతిథులుగా విశ్రాంత ఆచార్యులు కృష్ణకుమార్, వీఎస్‌యూ సహాయ ప్రొఫెసర్ సాయినాథ్, మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాల ఆచార్యులు గోపీనాథ్, అనిల్‌కుమార్ పాల్గొంటారన్నారు.

నేటి నుంచి సామాజిక తనిఖీ

వరికుంటపాడు : మండలంలో బుధవారం నుంచి జరిగే సామాజిక తనిఖీ బృందాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్ఆర్‌పీ బుజ్జి కోరారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 24 పంచాయతీల్లో ఉపాధి పనులను సమగ్రంగా తనిఖీ చేయడంతోపాటు కూలీలను విచారిస్తారని తెలిపారు. ఏడుగురు డీఆర్‌పీలతో అన్ని పంచాయతీల్లో తనిఖీలు చేపట్టి గ్రామసభలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీదేవి, ఎఫ్‌ఏలు, టీఏలు, సీవోలు పాల్గొన్నారు.

కావలి

కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

తుమ్మలపెంటలో రోడ్డు ఆక్రమణ!

● గోడ నిర్మాణాన్ని అడ్డుకున్న స్థానికులు


రోడ్డుకు అడ్డుగా గేటు ఏర్పాటుకు నిర్మించిన గోడ

కావలి రూరల్, జనవరి 23: ఆక్రమణలకు కాదేది అనర్హం అన్నట్లుగా పేదలకు ప్రభుత్వం ఇచ్చిన లేఅవుట్‌లోని 30 అడుగుల రోడ్డు ఆక్రమించి అడ్డంగా గోడ నిర్మాణం చేపట్టిన ఘటన కావలి మండలం తుమ్మలపెంటలో జరిగింది. స్థానికుల కథనం మేరకు.. తుమ్మలపెంట గ్రామ సచివాలయం ఎదురుగా 2007వ సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న మాగుంట పార్వతమ్మ సర్వే నెంబరు 1700లో 72 ప్లాట్లతో లేఅవుట్ వేయించి స్థలాలు లేని పేదలకు కేటాయించారు. సచివాలయం ఎదురుగా ఉన్న ఆ లేఅవుట్‌లోని 18 అంకణాల స్థలం ఇటీవల కొనుగోలు చేసిన ఓ వ్యక్తి రోడ్డును ఆక్రమించి ఇతరులకు ప్రవేశం లేకుండా రోడ్డుకు అడ్డంగా గోడ నిర్మాంచి గేటు ఏర్పాటుకు ప్రయత్నం చేయగా స్థానికులు అడ్డుకున్నారు. అయితే గ్రామ సచివాలయం ఎదురుగా 30 అడుగుల రోడ్డు ఆక్రమించి గోడ కడుతున్నా ఎదురుగా ఉన్న సచివాలయ అధికారులకు పట్టలేదన్న ఆరోపణలు ఉన్నాయి. అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

రహదారుల పరిశీలన

వరికుంటపాడు, జనవరి 23: మండలంలోని విరువూరు, నార్త్‌కొండాయపాళెం, తూర్పుబోయమడగల గ్రామాల్లో ఇటీవల నిర్మించిన సిమెంట్ రోడ్లను మంగళవారం పంచాయతీ రాజ్ డీఈ వేణుగోపాల్‌రెడ్డి పరిశీలించారు. ఆయన వెంట ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగబాలుడు, సిబ్బంది రమణయ్య, కాంట్రాక్టర్లు పాలకొల్లు భాస్కర్‌రెడ్డి, మాగంటి సిద్ధయ్య, ఒంటేరు నారాయణ తదితరులు ఉన్నారు.

వైభవంగా ఆంజనేయ విగ్రహ ప్రతిష్ఠ

సంగం, జనవరి 23: మండలంలోని జంగాలకండ్రికలో ఉన్న కోదండ రామస్వామి ఆలయంలో మంగళవారం ఆంజనేయస్వామి విగ్రహాన్ని వైభవంగా ప్రతిష్ఠించారు. ముందుగా వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. అనంతరం యంత్ర ప్రతిష్ఠ, ఆంజనేయ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

చేతిపంపు ఆక్రమణపై ఫిర్యాదు

వరికుంటపాడు, జనవరి 23: మండలంలోని గణేశ్వరపురం శ్మశాన వాటికలో ఏర్పాటు చేసిన చేతిపంపును గ్రామానికి చెందిన రైతు ఆక్రమించాడని మంగళవారం అదే గ్రామానికి చెందిన పేరం సుధాకర్‌రెడ్డి ఎంపీడీవో శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు. చేతిపంపు భాగాలను ఊడదీసి మోటారును అమర్చి, వ్యవసాయ భూములకు నీటిని మళ్లించుకుంటున్నాడని పేర్కొన్నాడు. అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయాలని కోరాడు. స్పందించిన ఆమె పరిశీలించి పనులు నిలుపుదల చేయాలని పంచాయతీ కార్యదర్శి సమీర్‌ను ఆదేశించారు.

గ్రామాల్లో వికసిత్ భారత్ గ్రామసభలు

సీతారామపురం, జనవరి 23 : మండలంలోని మారంరెడ్డిపల్లి, గుండుపల్లి గ్రామాల్లో మంగళవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు సుధాకర్ రావు, ఇన్‌చార్జి ఎంపీడీవో భార్గవి, డాక్టర్ స్వప్న, హౌసింగ్ వర్క్‌ఇన్‌స్పెక్టర్ చెన్నరాయుడు, ఈసీ సువర్తయ్య, ఏపీఎం సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు గోవర్ధన్‌రెడ్డి, బాషా తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి


లింగసముద్రం: తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు

లింగసముద్రం, జనవరి 23 : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక ఆర్థికపరమైన, సర్వీస్ సంబంధ సమస్యలను పరిష్కరించాలని బీటీఏ మండల శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు బీటీఏ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు పి.మాధవరావు, వెంకట్రావు, కార్యవర్గసభ్యులు మంగళవారం తహసీల్దారు టీ.ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం నల్లరిబ్బన్లు ధరించి స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, కె.మోహన్ రావు, నాయకులు కోటేశ్వరరావు, మధుసూదనరావు, కాలే మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

కొండాపురం : దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల, ఉద్యోగుల ఆర్థిక బకాయిలను తక్షణం చెల్లించాలని కోరుతూ ప్రభుత్వంపై పోరాటం ఉధృతం చేస్తామని బీటీఏ ఉపాధ్యాయసంఘం నేతలు తెలిపారు. ఈ మేరకు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సంఘం నేతలు డిప్యూటీ తహసీల్దారు కోటేశ్వరరావుకు అందచేశారు. ఆసంఘం జిల్లా అధ్యక్షుడు మధు మాట్లాడుతూ ఈనెల 28న జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన, ఫిబ్రవరి 5న విజయవాడలో మహాధర్నా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశాఖ మండల అధ్యక్షుడు జీ.మాల్యాద్రి, ప్రధాన కార్యదర్శి మధు, గౌరవ అధ్యక్షుడు ఓపీ.నరసయ్య, మనోహర్, పీ.శ్రీనివాసులు, కే.వెంకటేశ్వర్లు, షేక్.చాంద్‌బాషా పాల్గొన్నారు.

బిట్రగుంట : ఉపాధ్యాయులు దీర్ఘకాలికంగా పరిష్కారం కాని ఆర్థిక ఇతర సమస్యలను రాష్ట్రప్రభుత్వం పట్టించుకోవాలని మండల బహుజన టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ.కిశోర్ కోరారు. బోగోలు మండల ఎంపీడీవో వెంకటసుబ్బారావు, విద్యాశాఖ అధికారి జయమ్మలకు మంగళవారం వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ, సభ్యులు రవి, తదితరులు పాల్గొన్నారు.

దోమలను నివారించండి సారూ..

అల్లూరు, జనవరి 23 : అల్లూరు పట్టణ పరిధిలో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న దోమలను నివారించాలని జనసేన మండల నాయకుడు కారుమంచి కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు నగర పంచాయతీ కమిషనర్ ఫణికుమార్‌కు విన్నవించారు. ఈ మేరకు మంగళవారం ఆయనకు వినతిపత్రం అందజేశారు. ప్రధాన రహదారుల్లో చెత్త పేరుకుపోవడం, మురికి కాలువల్లో నీరు నిల్వ చేరడంతో దోమలు ప్రబలుతున్నాయన్నారు. స్పందించి ఆయన తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవయ్య, బెజవాడ రవికుమార్; కడప కేశవాచారి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన

కలిగిరి, జనవరి 23: స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద మంగళవారం ఈవీఎంల ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే విధానంపై తహసీల్దారు శ్రీరామకృష్ణ, ఇరిగేషన్ ఏఈ శ్రీనాథ్‌రెడ్డి స్థానికులకు అవగాహన కల్పించారు. ఓటు వేసే విధానం, వేసిన ఓటును సరిచూసుకునే విధానాలపై ప్రదర్శన నిర్వహించారు. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీటీ మురళీధర్ రాజు, పాల్గొన్నారు.

పోలేరమ్మకు భక్తిశ్రద్ధలతో గ్రామ పొంగళ్లు

బిట్రగుంట, జనవరి 23: బోగోలు మండలం అల్లిమడుగు పంచాయతీ కడనూతల దళితవాడలో పోలేరమ్మ గ్రామ పొంగళ్లు మంగళవారం భక్తిశ్రద్ధలతో జరిగాయి. పోలేరమ్మ వేషధారణలో పాతబిట్రగుంటకు చెందిన కొప్పోలు రాజా నృత్య ప్రదర్శన స్థానికులను ఆకట్టుకుంది. తప్పెట్లు తాళాలు మంగళవాయిద్యాలతో స్థానికులు పోలేరమ్మ వేపచెట్టు వద్దకు చేరుకున్నారు. కోవూరుపల్లి గ్రామ గెవిటిలో వెలసిన ఇరుగ్రామాల దేవత పోలేరమ్మ ఆలయానికి భారీ సంఖ్యలో తరలివెళ్లిన భక్తులు అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

బీసీల నమ్మక ద్రోహి జగన్ : ఇంటూరి


'జయహో బీసీ' గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఇంటూరి

కందుకూరు, జనవరి 23: బీసీల నమ్మక ద్రోహి జగన్ అని, బీసీలకు ఒక్క పథకం కానీ కార్పొరేషన్ రుణాలు కానీ లేకుండా చేసి తీరని ద్రోహం చేశాడని టీడీపీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. మంగళవారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయంలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావుతో పాటు జడ్పీ మాజీ చైర్మన్ చెంచలబాబుయాదవ్, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, బీసీ నాయకులు చిలకపాటి మధుబాబు, కొండూరు పాల్‌శెట్టి, పీఎల్ రావు, గంజాం రాఘవేంద్ర, కప్పిర శీనయ్య, ఉప్పు భాస్కర్, షేక్ సుభాన్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మె విరమణ



కావలిలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

కావలిటౌన్, జనవరి 23: సమస్యల పరిష్కారం కోసం 43 రోజులుగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మె మంగళవారం విరమించారు. ఈ సందర్భంగా పట్టణంలో సీఐటీయూ నేతలతో కలిసి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ నేత పెంచలయ్య, అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు రఘురావమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం జరిపిన చర్చల్లో 11 డిమాండ్లలో 10 డిమాండ్లు నెరవేర్చేందుకు అంగీకరించడంతో సమ్మె విరమించినట్లు తెలిపారు. జూలై 1నుంచి జీతాలు పెంచేంటట్లు, సమ్మె కాలానికి జీతాలు చెల్లించడం, కేసులు ఎత్తివేయడం తదితర ప్రధాన డిమాండ్లు నెరవేర్చేందుకు ప్రభుత్వం అంగీకరించిందన్నారు. కార్యక్రమంలో యూనియన్ నేతలు విజయలత, సుభాషిణి, వజ్రమ్మ, సీఐటీయూ నేతలు తాళ్లూరు మాల్యాద్రి, రావి మాల్యాద్రి, మధుసూదన్‌రావు, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

ఉదయగిరిరూరల్ : సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో స్థానిక సీఐటీయూ కార్యాలయంలో అంగన్‌వాడీలు సంబరాలు నిర్వహించారు. నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ కార్యకర్తలు ఎంతో పట్టుదలతో సమ్మెను విజయవంతంగా కొనసాగించారని కొనియాడారు. కాగా కృష్ణారెడ్డిపల్లికి చెందిన కార్యకర్త 8 నెలల గర్భిణీ అయినప్పటికీ చివరి రోజు వరకు సమ్మెలో పాల్గొనడంతో ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ విజయమ్మ, సీపీఎం నాయకులు షేక్ ఫరుద్దీన్‌బాషా, కోడె రమణయ్య, ప్రమీల, కార్యకర్తలు పాల్గొన్నారు.


సంబరాలు జరుపుకుంటున్న అంగన్‌వాడీలు

ఆయకట్టు రైతులకు సాగునీరు అందేలా చూడాలి


ఇసుక బస్తాలను పరిశీలిస్తున్న అధికారులు

బిట్రగుంట, జనవరి 23: చెరువు ఆయకట్టు రైతులకు సాగునీరు అందకుండా అడ్డుకోవడం సరికాదని, రైతుల సమన్వయంతో వ్యవసాయం చేసుకునేలా చూడాలని వ్యవసాయ ఏడీఈ నాగరాజు అన్నారు. బోగోలు మండలం అల్లిమడుగు పంచాయతీ కడనూతల చెరువు ఆయకట్టు రైతులకు సాగునీరు అందడం లేదని ఫిర్యాదు చేయడంతో మంగళవారం ఆయన పరిశీలించి తొలగించారు. ప్రధాన కాలువకు కాస్త దూరంలో ముంగమూరుకు సంబంధించిన రైతులు అనాధికారకంగా కాలువకు ఇసుక బస్తాలు వేసి ఉంచడం గమనించి మండిపడ్డారు. చెరువులోని నీరు విడుదల చేయాలని సీపీఎం నాయకులు తుమ్మల వెంకయ్య, గడ్డంవెంకయ్య అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ జితేంద్రరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకురాలు హిమజ, స్థానిక రైతులు పాల్గొన్నారు.

సాగునీరు అడ్డుకుంటే.. తాగునీరు అడ్డుకుంటాం!

జలదంకి, జనవరి 23 : ఐఏబీలో కావలి కాలువకు 3 టీఎంసీలు చినక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయరు వరకు పంపిణీ చేయాలని నిర్ణయించగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఎస్వీపాలెం మేజర్ వరకు నీటిని నిలిపివేసి కింది ప్రాంతమైన జలదంకి మండలానికి అరకొర నీరు వచ్చేలా అధికారులపై ఒత్తిడి చేయడం సమంజసం కాదని సోమశిల ప్రాజెక్టు మాజీ వైస్ చైర్మన్, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు వంటేరు జయచంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలానికి సాగునీరు అడ్డగిస్తే కావలి పట్టణానికి చినక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయరు నుంచి కావలి సమ్మర్‌స్టోరేజీ ట్యాంక్‌కు వెళ్లే తాగునీటిని అడ్డగిస్తామని హెచ్చరించారు. ఉదయగిరి వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, మండల నాయకులు మండలానికి సాగునీరు రాకుండా అడ్డగిస్తున్నా కావలి ఎమ్మెల్యేని ఎందుకు ప్రశ్నించడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ సాగునీటి సంఘాల అధ్యక్షుడు పి.మధుమోహన్‌రెడ్డి, బి.భాస్కర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కరియావుల అప్పలయ్య నాయుడు, పచ్చా పెంచలయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరును అభివృద్ధి చేస్తా : విక్రమ్‌రెడ్డి


ప్రజలతో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు, జనవరి 23 : ఆత్మకూరు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తనకు రాజకీయంగా జన్మనిచ్చిన ప్రజల రుణం తీర్చుకుంటానని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తెలిపారు. వెంకట్రావుపల్లిలో మంగళవారం ఆయన విజయీభవ యాత్రను కొనసాగించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ చేసిన అభివృద్ధి పనులను, చేయబోయే అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జీ వెంకటరమణమ్మ, వైస్‌చైర్మన్ డాక్టర్ కేవీ శ్రావణ్‌కుమార్, జేఏసీ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ ఇందూరు వెంకటరమణారెడ్డి, వైసీపీ పట్టణాధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, స్థానిక కౌన్సిలర్ దగుమాటి శివకోటారెడ్డి, వైసీపీ నాయకులు అంద్రా సుబ్బారెడ్డి, అంద్రా రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు వాహనాల బహిరంగ వేలం

కావలి రూరల్, జనవరి 23: కావలి ప్రాంతీయ రవాణాశాఖ కార్యాలయంలో తనిఖీల్లో పట్టుబడిన యజమానులు విడిపించుకోని వాహనాలకు బుధవారం ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు ఆర్టీవో వైసుధాకర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపరవాణా శాఖ కమిషనర్ బీ.చందర్ ఆదేశాల మేరకు తనిఖీల్లో పట్టుబడిన 33 వాహనాలకు వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. వాహనాలను ఉన్న స్థలంలోనే ఉంచి కావలి ప్రాంతీయ రవాణాశాఖ కార్యాలయంలో వేలం వేయనున్నట్లు తెలిపారు. వాహనాల వివరాలను కార్యాలయంలోని నోటీస్ బోర్డులో పొందుపర్చామని పేర్కొన్నారు. వేలంలో పాల్గొనే వారు రూ.5000 డిపాజిట్‌ను డీడీ రూపంలో చెల్లించాలని పేర్కొన్నారు. వేలంలో పాల్గొనే వారికి జీఎస్టీ నెంబరు ఉండాలని పేర్కొన్నారు.

ఆత్మకూరు సెబ్ సీఐగా రవీంద్ర



ఆత్మకూరు, జనవరి 23 : స్థానిక సెబ్ సీఐగా కలువ రవీంద్ర మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు జిల్లా వేమూరులో పనిచేస్తూ ఆత్మకూరుకు బదిలీ అయ్యారు. ఆయన మాట్లాడుతూ త్వరలో సర్కిల్ పరిధిలోని అన్ని మండలాలను పరిశీలిస్తానన్నారు. కాగా ఆత్మకూరు సెబ్ సీఐగా పనిచేస్తున్న బి నయనతార నరసారావుపేటకు బదిలీపై వెళ్లారు.


సైదాపురం : కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు


రాపూరులో లోకేష్ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న టీడీపీ నాయకులు


బుచ్చిరెడ్డిపాలెం : కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నాయకులు

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

సైదాపురం, జనవరి23: స్థానిక టీడీపీ కార్యాలయంలో తెలుగు యువత మండల అధ్యక్షుడు పడ్డాల కిరణ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కొండూరు సుబ్రహ్మణ్యంరాజు, నలమారు వెంకటేశ్వర్లురెడ్డి, కీర్తిపాటి రాజశేఖర్‌రాజు, బెల్లంకొండ మస్తాన్‌నాయుడు, వరి గొండ సురేంద్ర, పాములూరి శ్రీనివాసులు నాయుడు, మేడికొండ రమణ య్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పొదలకూరు : యువనేత నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని రమణారెడ్డి కాలనీ నుంచి టీడీపీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ 2024లో రాబోయేది తమ ప్రభుత్వమేనని, లోకేష్ సారథ్యంలో టీడీపీ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు చూడబోతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు తలచీరు మస్తాన్‌బాబు, బొద్దులూరి మల్లికార్జున్ నాయుడు, సురేష్‌రెడ్డి, కోడూరు పెంచలభాస్కర్‌రెడ్డి, అక్కెం సుధాకర్‌రెడ్డి, బక్కయ్యనాయుడు, పులిపాటి వెంకటరత్నంనాయుడు పాల్గొన్నారు.

వెంకటాచలం : స్థానిక టీడీపీ కార్యాలయంలో మంగళవారం నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కేక్ ఏర్పాటు చేసి కట్ చేశారు. కార్యక్రమంలో గుమ్మడి రాజాయాదవ్, మావిళ్లపల్లి శ్రీనివాసులునాయుడు, చల్లా నాగార్జున్‌రెడ్డి, వల్లూరు రమేష్ నాయుడు, వలిపి మునుస్వామి, సతీష్ నాయుడు, దువ్వూరు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.


మనుబోలులోని చంద్రమౌళినగర్ గిరిజన కాలనీలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ శ్రేణులు

మనుబోలు : టీడీపీ శ్రేణులు మంగళవారం మనుబోలులో యువనేత నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను గ్రామ టీడీపీ అధ్యక్షుడు సాని వెంకటరమణయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గిరిజనకాలనీలో కేక్ కట్ చేశారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. అంతకు ముందు శివాలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చేరెడ్డి కోదండరామిరెడ్డి, దండు చంద్రశేఖర్‌రెడ్డి, రాజాగౌడ్, ప్రసాద్, ఉడతా విజయ్ కుమార్, కన్నా వెంకటరమణయ్య, వెంకటకృష్ణయ్య, పచ్చిపాల చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కొడవలూరు : కేక్ కట్ చేస్తున్న పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, నాయకులు


పొదలకూరు : సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న టీడీపీ నాయకులు

రాపూరు(డక్కిలి) : రాపూరులో మంగళవారం నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు దందవోలు వెంకటేశ్వర్లురెడ్డి, నాయకులు కొండ్లపూడి రాఘవరెడ్డి, నువ్వుల శివరామకృష్ణ, పచ్చిగళ్ల రత్నయ్య, ఏదోటి కోటేశ్వరనాయుడు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కొడవలూరు: మండలంలోని నార్తురాజుపాలెంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మంగళవారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దినేష్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ నాలుగేళ్ల పాలనలో ప్రజలు అనేక సమస్యలతో అల్లాడిపోతున్నారన్నారు. వారికి ధైర్యం నింపుతూ వారి సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా లోకేష్‌బాబు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి, చెముకుల చైతన్య, కరకటి మల్లికార్జున, చెక్కా మదన్, గరికపాటి రాజేంద్రకుమార్, చెముకుల వెంకయ్య, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డిపాళెం : స్థానిక టీడీపీ కార్యాలయంలో మంగళవారం నారా లోకేష్ జన్మదిన వేడుకలను టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంవీ.శేషయ్య, బత్తల హరికృష్ణ, హరనాథ్, రామానాయుడు, దశరథ, కే.కిషోర్, తాళ్లస్వామి, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

వరి పొలాల పరిశీలన

సైదాపురం,జనవరి23: మండలంలోని గ్రిద్దలూరులో మంగళవారం మండల వ్యవసాయ శాఖాధికారి హైమావతి వరి పైరు పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిలో జింక్ లోపం ఉన్నట్లు గుర్తించామని, నివారణకు లీటర్ నీటిలో 5ఎంఎల్ జింక్‌ను కలిపి పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల విజయోత్సవ సభ

వెంకటాచలం, జనవరి 23: వెంకటాచలంలో మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీల విజయోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు విచ్చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఓడూరు వెంకటకృష్ణయ్య, బీసీ భాస్కర్, ఆదిశేషయ్య, సుధాకర్, పగిడిపోగు కిరణ్ కిషోర్, దాసరి వెంకటయ్య, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం ఇవ్వకుంటే ఊరుకోం.. సోమిరెడ్డి


మహిళలతో మాట్లాడుతున్న సోమిరెడ్డి

మనుబోలు, జనవరి 23: చెర్లోపల్లి రైతులకు నష్టపరిహారం ఇవ్వకపోతే ఊరుకునే ప్రసక్తేలేదని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని చెర్లోపల్లిలో నకిలీవిత్తనాలతో దెబ్బతిన్న వరిపొలాలను మంగళ వారం ఆయన పరిశీలించారు. విత్తనాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ కావేరి సీడ్స్ నుంచి తీసుకువచ్చిన విత్తనాలు మారిపోవడం వలన వరిపొలాలు ముందుగానే వెన్ను తీయడంతో రైతులు లక్షల్లో నష్టపోతున్నారన్నారు. వ్యవసాయ మంత్రి ఇలాకాలో రైతులకు అన్యాయం జరిగితే ఆయన స్పందించరని అన్నారు. అంతకు ముందు మనుబోలులో టీడీపీ సీనియర్ నాయకులు నలగర్ల వెంకయ్య సతీమణి విజయమ్మ అనారోగ్యంతో ఉండడంతో పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో నాయకులు గాలి రామకృష్ణారెడ్డి, మధునాయుడు, కలికి వేణుగోపాల్‌రెడ్డి, పొన్నూరు అశోక్, నరసయ్య, పొన్నూరు రామకృష్ణయ్య, పచ్చిపాల రామిరెడ్డి పాల్గొన్నారు.

● కాగితాలపూరులో 15 కుటుంబాల చేరిక

మండలంలోని కాగితాలపూరులో మంగళవారం బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సోమిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు వెడిచెర్ల శ్రీనువా సులురెడ్డి, మాజీ వలంటీర్ నందినితోపాటు మరో 15 కుటుం బాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా సోమిరెడ్డి స్వాగతించారు.

అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోండి : టీడీపీ

పొదలకూరు, జనవరి 23: మండలంలో పుట్టగొడుగుల్లా వెలసిన అక్రమ లేఅవుట్‌లపై చర్యలు తీసుకోవాలని టీడీపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దారు వీర వసంతరావుకు మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు తలచీరు మస్తాన్‌బాబు, బొద్దులూరి మల్లికార్జున్‌నాయుడు, అక్కెం సుధాకర్‌రెడ్డి, కోడూరు పెంచలభాస్కర్‌రెడ్డి, బోగోలు భాస్కర్‌రెడ్డి, జమీర్ తదితరులు మాట్లాడుతూ వైసీపీ నాయకుల అండదండలతో రియల్టర్లు రెచ్చిపోతున్నారని తెలిపారు. వాగు పోరంబోకు, కొండ పోరంబోకు, పంటకాలువలు, ప్రభుత్వ భూములను కలుపుకొని విచ్చలవిడిగా లేఅ వుట్‌లు వేసి ఉన్నారని పేర్కొన్నారు. పొదలకూరు చుట్టుపక్కల సుమారు 377 ఎకరా ల్లో అనధికారిక లేఅవుట్లు వెలిసి వున్నాయన్నారు. వీటిపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బక్కయ్యనాయుడు, జమీర్, గంటా మల్లికార్జున్, కృష్ణ, మురళీ, సుబ్బయ్య, డీ సుబ్బానాయుడు తదితరులు పాల్గొన్నారు.

బకాయిల కోసం దశలవారీగా పోరాటం : బీటీఏ

పొదలకూరు, జనవరి 23 : ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకా యిలను వెంటనే చెల్లించాలని కోరుతూ బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ) దశల వారీ పోరాటానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా మంగళవారం మండల స్థాయిలో ఎంఈవో, ఎంపీడీవో, ఎంఆర్‌వోలను కలిసి వినతిపత్రాలు అందచేశారు. బుధవారం డివిజన్ స్థాయిలో నిరసన కార్యక్రమం ఉంటుందని బీటీఏ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మణి, సుబ్బు, మాస ప్రసాద్ తెలియజేశారు. ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఈ నెల 28న కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహిస్తా మన్నారు. ఫిబ్రవరి 5న విజయవాడలో మహా ధర్నా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఊట్ల రఘు, షేక్.గౌస్‌బాషా, వై.శ్రీనివాసులు, కొమ్మల కృష్ణయ్య, టీవీ కృష్ణయ్య, వడ్డి హజరత్తయ్య, కలువాయి శీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

వీఎస్‌యూలో నేతాజీ జయంతి

వెంకటాచలం, జనవరి 23 : మండలంలోని కాకుటూరు వద్ద ఉన్న వీఎస్‌యూలో మంగళవారం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వీసీ సుందరవల్లి మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ అందరికీ ఆదర్శప్రాయుడని అన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ రామచంద్రారెడ్డి, వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ విజయానంద్‌కుమార్ బాబు, డీసీడీసీ సీహెచ్ విజయ, ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త డాక్టర్ అల్లం ఉదయ్ శంకర్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కే సునీత, డాక్టర్ జీ సుజయ్, డాక్టర్ సీహెచ్ సాయిప్రసాద్‌రెడ్డి, చాముండేశ్వరి పాల్గొన్నారు.

జోహార్ నేతాజీ

● సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి

నెల్లూరు (విద్య/సాంస్కృతికం), జనవరి 23 : దేశ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు.

● కొండాయపాళెంలోని నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో నేతాజీ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన జీవిత చరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియచేసి ఆయనలా దేశభక్తిని అలవరచు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీచర్ హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

● కొండాయపాళెం గేట్ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పుష్పమాల వేసి నివాళులు అర్పించారు. చంద్రబోస్ ధనిక కుటుంబానికి చెందిన వ్యక్తి అని, మంచి పుస్తకాలు చదవడం, వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవడం ద్వారా దేశభక్తిని పెంపొందించుకున్నారని బాలభవన్ డైరెక్టర్ జీ సుభద్రాదేవి తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయుడు రామయ్య తదితరులు పాల్గొన్నారు.


సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఫార్వార్డ్ బ్లాక్ నాయకులు

● స్వాతంత్ర్య సమరయోధుడు కేవీ చలమయ్య సంతపేటలోని ఆయన స్వగృహంలో నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశం కోసం బోస్ త్యాగాలను స్మరించుకున్నారు.

● అఖిలభారత స్టూడెంట్ బ్లాక్ ఆధ్వర్యంలో నగరంలోని నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నేతలు నరేంద్ర, రాజేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

● నేతాజీ ఆలోచనా విధానాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఏఐఎస్‌బీ రాష్ట్ర అధ్యక్షుడు వీవీ చైతన్య పిలుపునిచ్చారు. నగరంలోని బోసుబొమ్మకు పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా వదిలిన మహోన్నత నాయకుడు సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్ యూత్ లీగ్, అఖిల భారత విద్యార్థి లీగ్ నాయకులు పాల్గొన్నారు.

పరీక్ష పే చర్చ పెయింటింగ్ పోటీలు


బహుమతులు పొందిన విద్యార్థులు

నెల్లూరు (విద్య), జనవరి 23 : కొత్తూరులోని కేంద్రీయ విద్యాలయంలో మంగళవారం పరీక్ష పే చర్చ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారని ప్రిన్సిపాల్ కే శంకరయ్య తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాసిన పరీక్షల వారియర్స్ పుస్తకంలోని మంత్రాల ఆధారంగా రూపొందించిన థీమ్‌తో ఈ పోటీలు జరిగాయన్నారు. నవోదయ విద్యాలయం, స్టేట్ బోర్డు స్కూల్స్, సీబీఎస్‌ఈ పాఠశాలల నుంచి 9 నుంచి 12వ తరగతి వరకు చదివే వందమంది విద్యార్థులు పాల్గొన్నా రని చెప్పారు. రెయిన్‌బో పాఠశాలకు చెందిన అభిజ్ఞ ప్రథమ, జవహర్ నవోదయకు చెందిన తేజస్వి ద్వితీయ, రెయిన్‌బో స్కూల్‌కు చెందిన భగత్ తృతీయ బహుమతులు సాధించారన్నారు. కేంద్రీయ విద్యాలయ విద్యార్థినులు హిరణ్మయి, చిన్మయి నాలుగైదు స్థానాల్లో నిలిచి బహుమతులు అందుకున్నారన్నారు. విజేతలకు సర్టిఫికెట్లు, స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర పుస్తకాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దొరసానమ్మ, వెంకటేశ్వర్లు, అలివేలు, మంగాబాయి, అశోక్‌కుమార్, రవికిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా పాలన : కాకాణి

తోటపల్లిగూడూరు, జనవరి 23 : రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన సాగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం 18 మంది రైతులకు అసైన్‌మెంటు భూముల పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో మొదటి విడతలో 5,455 మందికి 6,615 ఎకరాల భూమిని పంపిణీ చేశామన్నారు. మరో 1,077 ఎకరాల భూమి వివరాలను సిద్ధం చేసి ఇన్‌చార్జి మంత్రి ఆమోదం కోసం పంపి ఉన్నామని తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దారు లావణ్య, ఎంపీడీవో ప్రత్యూష, ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, జడ్పీటీసీ ఎంబేటి శేషమ్మ, పీఏసీఎస్ చైర్మన్ కె.హరిశ్చంద్రారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాసులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

జగదేవిపేటలో 'జగనన్న సురక్ష'

ఇందుకూరుపేట, జనవరి 23 : మండలంలోని జగదేవిపేట కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 514 మంది రోగులకు స్పెషలిస్టు వైద్యులు డాక్టర్ జయపాల్‌రెడ్డి, డాక్టర్ భార్గవి, పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ సి.కిషోర్‌కుమార్, డాక్టర్ బ్రహ్మేశ్వరనాయుడు, ఆప్తాల్మిక్ ఆఫీసర్ శశికళ, అన్ని రకాల రక్త పరీక్షలు, వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎంపీడీవో నాగేంద్ర, ఈఓపీఆర్‌డీ వసుంధర కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈవో శ్రీనివాసులు, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

● చెర్లోపల్లిలో ఆరోగ్య సురక్ష

మనుబోలు, జనవరి 24: మండలంలోని చెర్లోపల్లి సచివాలయం వద్ద మంగళవారం అధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష-2.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యులు గేయపూజిత, వేదవల్లి వాణిశ్రీ, ప్రీతిరెడ్డిలు రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో జీవీఎస్‌వి ప్రసాద్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు పటిష్టంగా జరపాలి : కమిషనర్

నెల్లూరు(సిటీ), జనవరి 23 : త్వరలో జరగనున్న గణతంత్ర వేడుకలను పటిష్టంగా నిర్వ హించాలని కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన అధికారులతో సమీక్షించారు. ఈ వేడుకల్లో ఎక్కడా లో పాలు రానివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

క్రమశిక్షణతో డ్రైవింగ్ చేయాలి : ఎంవీఐ

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), జనవరి 23: ఆటో డ్రైవర్లు నగరంలోని రహదారులపై పార్కింగ్ లేనిచోట కూడా వాహనాలు ఆపుతున్నారని, దీనివల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, క్రమశిక్షణతో కూడిన డ్రైవింగ్ చేయాలని మోటారు వాహనాల తనిఖీ అధికారి (ఎంవీఐ) కే మురళీ మోహన్ సూచించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా నగరంలోని గొలగమూడి రోడ్డులో ఉన్న ఎఫ్‌సీ స్టేషన్ వద్ద మంగళవారం డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో తీసుకెళ్లడం సరికాదన్నారు. రోడ్డు ప్రమాదాలు, మరణాల సంఖ్య తగ్గించడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ బాలమురళీకృష్ణ, ఏఎంవీఐ పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పనుల నాణ్యతలో రాజీవద్దు : పేర్నేటి

నెల్లూరు(వ్యవసాయం), జనవరి 23 : నగరంలోని నవాబుపేట మార్కెట్ యార్డులోని గోదాముల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు నెలాఖరులోగా పూర్తిచేయాలని, నాణ్యతలో ఏమాత్రం రాజీ పడొద్దని నెల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ(ఏఎంసీ) చైర్మన్ పేర్నేటి కోటేశ్వరరెడ్డి సూచించారు. అక్కడి పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. గోదాములు ఉపయోగంలోకి రావడం వల్ల రైతులకు, వ్యాపారులకు మేలు జరుగుతుందని తద్వారా ఏఎంసీకి ఆదాయం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డీఈ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వరిలో ఎరువులు అధికంగా వాడొద్దు

నెల్లూరు రూరల్, జనవరి 23 : ప్రస్తుతం సాగులో ఉన్న వరి పైర్లకు పైపాటుగా కాంప్లెక్స్ ఎరువులను విచక్షణా రహితంగా వాడొద్దని నెల్లూరు ఏడీఏ ఎన్ శ్రీనివాసులు సూచించారు. మంగళవారం మండలంలోని ఆమంచర్ల, మన్నవరప్పాడు, దొంతాలి గ్రామాల్లో వరి పైర్లను ఆయన పరిశీలించారు. మితిమీరి ఎరువులను వాడటం వల్ల ఉపయోగాలు లేకపోగా అనవసరంగా ఖర్చు పెరుగుతుందన్నారు. ఎకరా పొలంలో 40 కేజీల పోటాష్‌ను రెండు, మూడ దఫాలుగా వాడితే ప్రయోజనం ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఏవో ఎస్వీ నాగమోహన్ కూడా పాల్గొన్నారు.

లోకేష్ పుట్టినరోజు సంబరాలు

నెల్లూరు (వైద్యం), జనవరి 23 : మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజును పార్టీ శ్రేణులు మంగళవారం నగరంలో ఘనంగా నిర్వ హించాయి. 15వ డివిజన్‌లో టీడీపీ నేతలు పెంచల నాయుడు, శ్రీనివాసులనాయుడు, కల్యా ణి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాల్లో సీఎం జగన్మోహన్‌రెడ్డికి కరెక్టు మొగుడు నారా లోకేషే అన్నారు. జగన్ ప్రభుత్వంలో రౌడీయిజం, దాడులకు త్వరలోనే లోకేష్ చరమగీతం పాడుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల హనుమంతరావు, నీలిశెట్టి శ్రీనివాసులు, బషీర్, నరేంద్ర, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.


లోకేష్ పుట్టినరోజు వేడుకల్లో కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తదితరులు

భవిష్యత్ సారథి లోకేష్ : గిరిధర్‌రెడ్డి

నెల్లూరు రూరల్: రానున్న కాలంలో టీడీపీ భవిష్యత్ నారా లోకేషేనని ఆ పార్టీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి అన్నారు. రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. భారీ కేక్ కట్‌చేశారు. లోకేష్ నిర్వహించిన యువగళం పాదయాత్ర దేశంలోనే చరిత్ర సృష్టించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజానాయుడు, జెన్ని రమణ య్య, మదన్‌కుమార్‌రెడ్డి, సాబీర్‌ఖాన్ పాల్గొన్నారు.

ప్రజల కోరిక నెరవేరబోతోంది

నెల్లూరు(హరనాథపురం): రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించాలనే ప్రజల కోరిక నెరవేరబోతోందని మాజీ మంత్రి పొంగూరు నారాయణ కుమార్తె డాక్టర్ సింధూర చెప్పారు. 45వ డివిజన్‌లో బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్‌చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, నెల్లూరులో నారాయణ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ అధ్యక్షుడు చిరంజీవి, ప్రధాన కార్యదర్శి కృష్ణారావు, పుట్ట అజయ్‌రెడ్డి, యూనిట్ ఇన్‌చార్జి ఎద్దు మహేష్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.


రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో సంబరాలు చేసుకుంటున్న గిరిధర్‌రెడ్డి, నాయకులు

నిజాయితీ గల నేత లోకేష్

నెల్లూరు(వ్యవసాయం): నిజాయితీ కలిగిన నేత నారా లోకేష్ అని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు అన్నారు. 47వ డివిజన్ గుప్తాపార్కు సెంటర్‌లో మాజీ మంత్రి పొంగూరు నారాయణ నేతృత్వంలో కేక్ కట్ చేశారు. వైసీపీ ప్రభుత్వం మోపుతున్న అక్రమ కేసులను ధైర్యంగా ఎదుర్కొని కార్యకర్తల్లో మనోధైర్యం నింపడంలో లోకేష్ విజయం సాధించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ధర్మవరం సుజాతరావు, డివిజన్ ఇన్‌చార్జి డాక్టర్ గణేష్‌కుమార్, నాయకులు అబ్దుల్ రెహమాన్, కటపాటి రాజ, కల్వకుంట భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో...

నెల్లూరు (లీగల్) : జిల్లా కోర్టు ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ అధ్వర్యంలో న్యాయవాదులు లోకేష్ పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. పార్టీ లీగల్ సెల్ నాయకులు షేక్ రియాజ్ బాషా, షేక్ అన్వర్ బాషా, షేక్ నన్నే సాహెబ్, బద్దెపూడి రవీంద్ర, చుండూరు శ్రీహరి నారాయణరావు, పువ్వాడి శంకరయ్య, రాపూరు రమేష్ బాబు, చెన్నమనేని మురళి తదితరులు పాల్గొన్నారు.

శ్యామ్‌సంగ్ ఎస్24 సిరీస్ విడుదల


బాలాజీ షోరూమ్‌లో శ్యామ్‌సంగ్ ఎస్24 సిరీస్ మొబైల్స్ విడుదల చేస్తున్న ప్రతినిధులు

నెల్లూరు (సాంస్కృతికం), జనవరి 23 : నగరంలోని బాలాజీ మొబైల్స్‌లో శ్యామ్‌సంగ్ ఎస్24 సిరీస్ మొబైల్స్‌ను మంగళవారం మార్కెట్‌లోకి ఘనంగా విడుదల చేశారు. ఎస్24, ఎస్24ప్లస్, ఎస్ 24అల్ట్రా మోడల్స్ ఆకట్టుకుంటున్నాయి. వీటి స్టోరేజీ 128 జీబీ, 256జీబీ, 572జీబీ, 1టీబీగా ఉన్నాయి. వీటి కొనుగోలుపై ఆఫర్లు ఉన్నాయని, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని బాలాజీ మొబైల్స్ యాజమాన్యం కోరింది.

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలుచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పత్రిక పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ కింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

నెల్లూరు ఏసీఎం	9985411424
నెల్లూరు ఏసీవో	9542727676
నెల్లూరు సిటీ	8179815202
నెల్లూరు రూరల్	8885688410
కోవూరు	8008894200

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
3
తిరుపతి
జిల్లా వార్తలు
బుధవారం 24 జనవరి 2024

అసంతృప్తులు, ఆరోపణలతో రోజా ఉక్కిరిబిక్కిరి



సరిగ్గా ఎన్నికల వేళ సొంత పార్టీలోనే తీవ్ర వ్యతిరేకతతో మంత్రి రోజా ఉక్కిరిబిక్కిరవుతున్నారు. వచ్చే ఎన్నికల్లో టికెట్‌కు ఢోకా లేదని నిశ్చింత ఫీలవుతున్న తరుణంలో మంగళవారం నలుగురు జడ్పీటీసీ సభ్యులు మంత్రికి వ్యతిరేకంగా జడ్పీ సమావేశంలో గళం విప్పి తమను అణగదొక్కేస్తున్నారని ఆరోపించారు. పుత్తూరు మున్సిపల్ కౌన్సిలర్‌గా వున్న దళిత మహిళ భువనేశ్వరి ఏకంగా అవినీతి ఆరోపణలే చేశారు. చైర్‌పర్సన్ పదవి కోసం తన నుంచీ రూ. 40 లక్షలు తీసుకున్నారని, పదవి ఇవ్వకపోగా తీసుకున్న డబ్బు కూడా వెనక్కు ఇవ్వకుండా వేధిస్తున్నారని ఆమె చేసిన ఆరోపణలు జిల్లావ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించాయి. ఎన్నికల సమయంలో సొంత పార్టీ మహిళా నాయకురాలే ఈ ఆరోపణ చేయడం అధికార పార్టీని ఇరుకునపెట్టింది.

రోజాకు టికెట్ వద్దు... ఇస్తే ఓడిపోవడం ఖాయం

మంత్రి రోజాకు ఎట్టి పరిస్థితుల్లోనూ టికెట్ ఇవ్వవద్దని సీఎం జగన్‌ను కోరారు వడమాల పేట జడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి. చిత్తూరులో జడ్పీ సమావేశం అనంతరం ఆయన నింద్ర జడ్పీటీసీ మల్లీశ్వరితో కలసి మీడియాతో మాట్లాడారు. 20012లో తాను వడమాలపేట మండల వైసీపీ కన్వీనర్‌గా నియమితున్నయ్యానని, 2014 ఎన్నికల్లో తమ మండలంలో వైసీపీకి 1550 ఓట్లు మెజారిటీ తెప్పించామన్నారు. ఆ ఎన్నికల్లో రోజా 858 ఓట్లతో గెలిచిన విషయాన్ని గుర్తు చేశారు. 2014లో తాను వడమాలపేట ఎంపీపీ అయ్యానని, పార్టీ కోసం కష్టపడి పనిచేశానన్నారు. ఆ కారణంగా 2019 ఎన్నికల్లో తమ మండలంలో వైసీపీకి 3330 మెజారిటీ వచ్చిందని,





అప్పుడు కూడా రోజా గెలిచింది కేవలం 2800 ఓట్లతోనని గుర్తు చేశారు. రెండుసార్లు ఆమె గెలుపునకు తానే కారణమన్నారు. దానికి ప్రతిఫలం తమకు నిధులు రానివ్వకుండా చేయడం, గది లేకుండా చేయడం, అరెస్టులు చేయించడమా అని ప్రశ్నించారు. జగన్‌ను చూసి ఆమె గెలుపుకోసం పనిచేశామని, ఆయన రోజాకు మంత్రి పదవి కూడా ఇచ్చారని అయినా ఆమె తీరు మారలేదన్నారు. తమను వేధిస్తోందన్నారు. ఈసారి టికెట్ ఇస్తే ఓడిపోతుందని జగన్‌కు చెప్పాము. ఆయన మౌనంగా వున్నారని, అయినా మీడియా ద్వారా జగన్‌కు మళ్లీ చెబుతున్నామన్నారు. నగరిలో వేరే ఎవరికి టికెట్ ఇచ్చినా గెలుస్తారని, రోజాకు ఇస్తే మాత్రం ఓడిపోవడం ఖాయమన్నారు.

- పదవి కోసం ఇచ్చిన డబ్బులు తిరిగివ్వాలన్నపుత్తూరు కౌన్సిలర్
- అణగదొక్కేస్తున్నారని జడ్పీ మీటింగులో సభ్యుల మాటల దాడి
- టికెట్ ఇస్తే ఓడిపోవడం ఖాయమని వెలుపల వ్యాఖ్యలు
- మంత్రిపై సొంత పార్టీలో మరింత పెరిగిన వ్యతిరేకత



తిరుపతి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి):పుత్తూరు మున్సిపల్ ఎన్నికల్లో చైర్‌పర్సన్ పదవి కోసం రోజాను సంప్రదించగా రూ. 70 లక్షలు అడిగారని, తాను మూడు విడతలుగా ఆమె సోదరుడు కుమారస్వామిరెడ్డి పంపిన మనిషి వద్ద రూ. 40 లక్షలు అందజేశానని 17వ వార్డు వైసీపీ కౌన్సిలర్ భువనేశ్వరి మంగళవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆరోపించారు. తన వద్ద డబ్బు తీసుకుని కూడా తనకు పదవి కేటాయించలేదని, రెండున్నరేళ్ళ తర్వాత ఇస్తామని నమ్మించారని ఆమె ఆరోపించారు. గతేడాది సెప్టెంబరుతో రెండున్నరేళ్ళ గడువు పూర్తయిందని అయినా పదవి ఇవ్వకపోగా తీసుకున్న డబ్బు కూడా వెనక్కు ఇవ్వడం లేదని ఆరోపించారు. మంత్రి రోజాను అడిగితే ఆమె సోదరుని అడగమని చెబుతున్నారని, ఆయన్ను అడిగితే డబ్బులు ఇవ్వకపోగా ఆయన అనుచరులు వేధిస్తున్నారని వాపోయారు. దళిత మహిళనైన తనకు సీఎం జగన్ న్యాయం చేయాలని కోరారు.ఇదిలా వుండగా చిత్తూరులో జరిగిన జడ్పీ సమావేశంలో నగరి, వడమాలపేట, నింద్ర, పుత్తూరు జడ్పీటీసీ సభ్యులు తమకు మండలాల్లో ఎలాంటి ప్రాధాన్యతా లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయాల్లో గదులు కూడా కేటాయించలేదని,అభివృద్ధి పనులకు నిధులు కూడా ఇవ్వడం లేదన్నారు. జడ్పీలో పనులు మంజూరు చేయించుకున్నా మంత్రి ఇంజనీరింగ్ అధికారులకు చెప్పి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ విషయమై జడ్పీ సమావేశాల్లో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. చివరికి డిప్యూటీ సీఎం నారాయణస్వామికి, మంత్రి పెద్దిరెడ్డికి ఫిర్యాదు చేసినా వారు కూడా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రత్యర్థుల దాడికంటే సొంత పార్టీ నేతల నుంచే మంత్రి రోజా ఎక్కువగా దాడికి గురవుతున్నారు. సొంత నియోజకవర్గంలో తన పార్టీ నుంచే తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక విషయంలో రోజాకు, పలు మండలాల్లోని పార్టీ నేతలకూ నడుమ విభేదాలు పొడసూపాయి. అవి కాలక్రమేణా అంతరం పెంచాయి. ఆమెను వ్యతిరేకిస్తూ బలమైన నేతలు బహిరంగ కార్యకలాపాలు సాగించారు. ఆమెకు టికెట్ ఇవ్వొద్దని అధినేతను పదేపదే కోరారు. అధినేత కూడా ఆమె వ్యతిరేక వర్గానికి చెందిన కేజే శాంతికి రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పోస్టు, రెడ్డివారి చక్రపాణిరెడ్డికి శ్రీశైలం దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ పదవిని కట్టబెట్టడం ఆమెకు షాక్ ఇచ్చింది. అయితే ఎన్నికలు సమీపించాక అధినేత ఆమె పట్ల ప్రసన్నంగా వుండి టికెట్ విషయంలో అభయం ఇచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. వ్యతిరేకవర్గం కూడా మౌనంగా వుండడంతో ఆమె టికెట్‌కు ఢోకా లేదని, వ్యతిరేకవర్గం కూడా కాస్త తగ్గినట్టు అందరూ భావించారు. కానీ మంగళవారం నాటి పరిణామాలు సొంత పార్టీలో ఆమె పట్ల వ్యతిరేకత తగ్గకపోగా తారస్థాయికి చేరినట్టు నిరూపించాయి. ఆధిపత్యంలో ఒకరినొకరు దెబ్బతీసుకోవడం సహజమే అయినా సొంత పార్టీకి చెందిన దళిత మహిళా కౌన్సిలర్ తనకు పదవి ఇస్తామని మంత్రి డబ్బు తీసుకున్నారని ఆరోపించడం వైసీపీలో కలకలం రేపింది. డబ్బు తీసుకుని పదవి ఇవ్వకపోగా తీసుకున్న డబ్బు కూడా వాపస్ చేయకుండా వేధిస్తున్నారని ఆరోపించడం అధికార పార్టీని ఆత్మరక్షణలో పడేసింది.మంత్రి రోజాపై ఆ ఆరోపణలు తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి.టికెట్ అవకాశాలు చేజారినా ఆశ్చర్యపడాల్సిన పనిలేదని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సొంత పార్టీ దళిత మహిళా నేత చేసిన ఆరోపణలు ప్రత్యర్థి పార్టీలకు ఎన్నికల్లో ప్రధాన ప్రచారాస్త్రాలుగా మారనున్నాయి. అవి ఆమెను, పార్టీని కూడా ఇరుకున పెడతాయని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తానికి సరిగ్గా ఎన్నికల తరుణంలో ఈ పరిణామాలు మంత్రి రోజాను తీవ్రంగా ఇబ్బంది పెట్టే పరిస్థితులే కనిపిస్తున్నాయి.

ఆత్మరక్షణలో అధికార పార్టీ నేతలు

స్విమ్స్‌లో 26న ఓపీ, ఓటీ సేవలకు సెలవు

తిరుపతి సిటీ, జనవరి 23 : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26న స్విమ్స్‌లో ఓపీ, ఓటీ సేవలకు సెలవు ప్రకటిస్తున్నట్లు స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్వీ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేవలం అత్యవసర సేవలు మాత్రమే కొనసాగుతాయని వివరించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, సహకరించాలని కోరారు.

టక్కరి పోలీస్

- కానిస్టేబుల్ అవతారమెత్తిన సెక్యూరిటీ గార్డు
- యూనిఫాం, ప్రభుత్వ వాహనంతో హల్‌చల్



పోలీస్ యూనిఫాంలో అజయ్

శ్రీకాళహస్తి, జనవరి 23: ఒక ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు సినీఫక్కీలో కానిస్టేబుల్ అవతారమెత్తాడు. అధికారులతో స్నేహం చేస్తూ దర్జాగా ప్రభుత్వ జీపులోనే మూడేళ్ల పాటు హల్‌చల్ చేశాడు. కానిస్టేబుల్ యూనిఫామ్ ధరిస్తూ ప్రజలందరినీ నమ్మించాడు. వసూళ్లపర్వంలో అతడి అత్యుత్సాహం అసలు పోలీస్ సిబ్బందిలో అసహనం పెంచింది. దీంతో ఈ టక్కరి పోలీస్ తతంగాన్ని సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారు. ఇన్నాళ్లూ అతడిని నిజమైన పోలీసుగా భావించిన జనం కంగు తిన్నారు. శ్రీకాళహస్తి పట్టణం కొండమిట్టకు చెందిన అజయ్ ముక్కంటి ఆలయంలో నాలుగేళ్ల క్రితం ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుగా చేరాడు. భక్తులతో దురుసు ప్రవర్తన కారణంగా రెండు నెలలకే అక్కడినుంచి సాగనంపారు.తిరుమలలో అతడి మామ నాలుగేళ్ల క్రితం సెక్యూరిటీ టెండరు దక్కించుకోవడంతో అజయ్ కొంతకాలం అక్కడ పనిచేశాడు. పోలీసుశాఖ ఉత్సవాల సమయంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందిని తీసుకునేది.మూడేళ్ల క్రితం మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా 12మంది ట్రాఫిక్ నియంత్రణ కోసం శ్రీకాళహస్తికి వచ్చారు.వారిలో వున్న అజయ్ కుమార్ శ్రీకాళహస్తిలోని కొందరు పోలీసు అధికారులతో స్నేహం ఏర్పరచుకున్నారు. కొద్దిరోజుల తర్వాత అజయ్ మామకు సెక్యూరిటీ కాంట్రాక్టు ముగిసింది.దీంతో అజయ్ శ్రీకాళహస్తిలో ఓ అధికారి పంచన చేరాడు. అజయ్‌ని ఆయన తన ప్రైవేటు డ్రైవర్‌గా అధికారి అందరికీ పరిచయం చేశాడు.కొద్ది నెలలపాటు ఆయన వెంటే జీపు నడుపుతూ గడిపేవాడు.వాహనాల తనిఖీలు కూడా చేసేవాడు. అధికారితో స్నేహంగా ఉండడంతో కానిస్టేబుళ్లు ప్రశ్నించేవారు కాదు. మెల్లగా అజయ్‌కు ధీమా ఏర్పడింది. ఇక ఎవ్వరూ అడగరు అన్న ధైర్యంతో యూనిఫామ్ ధరించాడు. హోంగార్డులు సైతం పోలీసు లోగోను ధరించడం నేరం.జంగిల్ షూస్ అనేది కేవలం గ్రేహౌండ్స్ శిక్షణ పొందిన సిబ్బంది మాత్రమే ఉపయోగించాలి. ప్రస్తుతం అలాంటి వారు జిల్లాలో 41 మంది మాత్రమే ఉన్నారు.అయితే అజయ్ అందరికీ భిన్నంగా ఖరీదైన యూనిఫామ్ వేసేవాడు. సినిమా హీరోలా నల్ల కళ్ళజోడు ధరించేవాడు.డ్రైవరుగా అవకాశమిచ్చిన అధికారి ఏడాదిన్నర క్రితం బదిలీ అయ్యారు. ఆ తర్వాత ఓ ఏఎస్ఐతో జత కట్టిన అజయ్ పోలీస్‌గా చలామణీ అయ్యాడు. ఈ సమయంలో మరో అధికారితో పరిచయం బలపడి ఆయన చెంత తిష్ట వేశాడు. ప్రభుత్వ జీపు దొరకడంతో సరదాగా టీ తాగే దగ్గర నుంచి ఇంటి సరుకులు తీసుకెళ్లే వరకూ పోలీస్ వాహనంలోనే తిరిగేవాడు. సినిమా హాళ్లు, రెస్టారెంట్లు, హోటళ్లు, మాంసపు దుకాణాల్లో దర్జాగా వసూళ్లకు పాల్పడేవాడు. అధికారి వాహనంలో వస్తుండడంతో హోటళ్ల నిర్వాహకులు అడిగినప్పుడంతా ఆహారపు పార్సిళ్లు అందజేసేవారు. స్టేషన్లో సిబ్బందికి తరచూ టిఫిన్లు, భోజనాలు ఉచితంగా తీసుకొస్తుండడంతో ఎవరూ ఈ అనధికారిక పోలీసును ప్రశ్నించలేదు.ఏడాదిన్నర కాలం అధికార దర్పం ప్రదర్శించిన అజయ్ స్టేషన్లో కొందరిని ధిక్కరించే స్థాయికి చేరుకోవడంతో ఇతగాడి నిజస్వరూపాన్ని ఎవరో సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారు.చూసిన జనమంతా కంగుతిన్నారు.ఉన్నతాధికారులు విచారిస్తే ఎవరి మెడకు ఉచ్చు బిగుసుకుంటుందో అన్న ఆందోళన కొందరు అధికారుల్లో కన్పిస్తోంది.

మీ ఇష్టారాజ్యం కుదరదు!

- కార్యకర్తల ఇండ్లకున్న టీడీపీ పోస్టర్లు తొలగించడంపై శ్రేణుల నిరసన



మంగళం సచివాలయం వద్ద టీడీపీ శ్రేణులతో కలసి బైఠాయించిన సుధారెడ్డి



నానీ వాల్‌పోస్టర్లను తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

తిరుపతి (రవాణా), జనవరి 23 : చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని మంగళంలో ఉద్రిక్త పరిస్థితి తలెత్తింది.టీడీపీ కార్యకర్తలు తమ ఇళ్లకు వేసుకున్న పార్టీ వాల్‌పోస్టర్లను మంగళవారం పంచాయతీ సిబ్బంది తొలగించడంపై టీడీపీ శ్రేణులు ఆందోళనకు దిగాయి.చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పులివర్తి నానీ సతీమణి సుధారెడ్డి ఎస్‌సీబీఎస్ కాలనీకి చేరుకుని వాల్‌పోస్టర్లను ఎందుకు తొలగిస్తున్నారంటూ పంచాయతీ సిబ్బందిని ప్రశ్నించారు. హోర్డింగులు, బ్యానర్లు కట్టరాదంటూ జీవో ఉందని వాల్‌పోస్టర్లు అతికించాలంటే ముందస్తు అనుమతి తీసుకుని పన్ను చెల్లించాలని కార్యదర్శి సమాధానం ఇచ్చాడు.అయితే తామేం హోర్డింగ్‌లు, బ్యానర్లు కట్టలేదని తమ పార్టీ కార్యకర్తల ఇళ్లకు నానీ వాల్‌పోస్టరు అతికించుకుంటే తొలగించే హక్కు ఎవరు ఇచ్చారంటూ సుధారెడ్డి ప్రశ్నించారు. మంగళం సచివాలయంలో వైసీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఫొటో ఎవరి అనుమతితో పెట్టారని నిలదీశారు.ఎమ్మెల్యే చెవిరెడ్డి సొంత రాజ్యాంగం నడుస్తోందంటూ విమర్శించారు. సొంత ఖర్చుతో తాము వాల్‌పోస్టర్లు వేసుకోకూడదని రాతపూర్వకంగా తమకు ఇచ్చే వరకు వెళ్లబోమంటూ సచివాలయం ముందు పార్టీ కార్యకర్తలతో కలిసి సుధారెడ్డి బైఠాయించారు.ఈ విషయం తెలుసుకున్న వైసీపీ శ్రేణులు కూడా అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. దాదాపు రెండు గంటల తరువాత పంచాయతీ కార్యదర్శి రాజేష్ రాతపూర్వకంగా పత్రాన్ని సుధారెడ్డికి ఇచ్చారు. నిజానికి పంచాయతీ పరిధిలో వైసీపీ వాల్‌పోస్టర్లు కూడా ఉన్నాయి. వాటికి లేని ముందస్తు అనుమతి టీడీపీ పోస్టర్లకు మాత్రం ఎందుకు తీసుకోవాలని టీడీపీ శ్రేణులు ప్రశ్నించాయి.

జర్నలిస్టును అడ్డుకున్న వైసీపీ నాయకులు

ఈ సంఘటనను కవర్ చేయడానికి వెళ్లిన ఏబీఎన్ ఛానల్ ప్రతినిధిని వైసీపీ నేతలు అడ్డుకున్నారు. వాల్‌పోస్టర్లను తొలగించిన తీరుపై పంచాయతీ కార్యదర్శి రాజేష్‌ను, ఈవో పీఆర్డీ గిరిధర్‌ను ప్రశ్నలు అడుగుతున్న సమయంలో వైసీపీ నాయకులు పెద్దగా కేకలు పెట్టడంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది.సర్దిచెప్పాల్సిన పోలీసులు కూడా ప్రేక్షకపాత్ర పోషించడం విమర్శల పాలైంది.

ప్రైవేట్ డిగ్రీ కాలేజీలు బతకాలా? వద్దా?

తిరుపతిలో యాజమాన్యాల నిరసన



యూనివర్సిటీ గేట్ వద్ద నిరసన తెలుపుతున్న ప్రైవేట్ డిగ్రీ కాలేజీ యాజమాన్యాలు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జనవరి 23: ప్రైవేట్ డిగ్రీ కాలేజీ యాజమాన్యాలు మంగళవారం ఎస్వీయూ మెయిన్ గేట్ వద్ద శాంతియుత నిరసన కార్యక్రమాన్ని చేపట్టాయి. పరిపాలనా భవనం వరకూ ర్యాలీ నిర్వహించాయి. వీసీ శ్రీకాంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశాయి. ప్రైవేట్ డిగ్రీ కాలేజీ అసోసియేషన్ నాయకులు విజయభాస్కరరెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి, శేషారెడ్డి మాట్లాడుతూ ఏఐసీటీఈ-2024 నోటిఫికేషన్, హ్యాండ్ బుక్ నిబంధనలను పరిశీలిస్తే భవిష్యత్తులో ప్రైవేట్ డిగ్రీ కాలేజీల నిర్వహణ కష్టతరంగా మారే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. బీబీఏ, బీసీఏ, బీహెచ్ఎం కోర్సును నిర్వహించడానికి ఒక్కో కోర్సుకు రూ.5 లక్షల సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉందన్నారు. ఒక్కో కోర్సుకు ప్రాసెసింగ్ ఫీజు రూ.1.25 లక్షలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. లీజు బిల్డింగ్‌లో ఉన్న కాలేజీలు ఒక్క కోర్సుకు రూ.5 లక్షలు కచ్చితంగా చెల్లించాల్సి ఉందన్నారు. ఏ ఇంజనీరింగ్ కాలేజీ అయినా ఎంబీఏ, ఎంసీఏ, బీబీఏ, బీహెచ్ఎం, బీసీఏ కోర్సులు కొత్తగా నమోదు చేసుకునే అవకాశం కల్పించారని అన్నారు. దీనిపై క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించకుండా ఏకపక్షంగా నిర్ణయించడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని, లేకపోతే ఆందోళన తీవ్రం చేస్తామని అన్నారు. ఈ సమస్యలపై ఈ నెల 31న విజయవాడలో ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన ప్రైవేట్ డిగ్రీ యాజమాన్యాలకు చెందిన డాక్టర్ తమ్మినేని వెంకటేశ్వర్లు, డాక్టర్ ఆర్సీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి జేఈఈ మెయిన్స్

3కేంద్రాలో పరీక్షలు రాయనున్న 12,033మంది విద్యార్థులు

తిరుపతి(విద్య) జనవరి 23 : జాతీయ స్థాయిలో ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీ, ఐఐటీ విద్యాలయాల్లో ప్రవేశాల కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో నిర్వహించే జేఈఈ మెయిన్స్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభంకానున్నాయి. తిరుపతి జిల్లాలో మూడు కేంద్రాల్లో జరిగే ఈ పరీక్షలకు 12,033మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారని సిటీ కోఆర్డినేటర్ టీకైలాష్ పేర్కొన్నారు. నిర్ణీత తేదీలలో రెండు సెషన్‌లలో ఉదయం 9-12గంటల వరకు, మధ్యాహ్నం 3-6గంటల వరకు ఈ పరీక్షలు ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశామని, విద్యార్థులు ఎన్టీఏ నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. తిరుపతి రూరల్ మండలం చెర్లోపల్లెలోని అయాన్ డిజిటల్, రామిరెడ్డిపల్లెలోని అయాన్ డిజిటల్, పుత్తూరు ఎస్వీ పెరుమాళ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కేంద్రాల్లో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

28న తిరుపతికి షర్మిల

తిరుపతి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల 28వ తేదీన తిరుపతిలో పార్టీ శ్రేణులతో సమావేశం కానున్నారు. 27వ తేదీ రాత్రికే తిరుపతి చేరుకుని మరుసటిరోజు ఉదయం 10 నుంచీ మధ్యాహ్నం 12 గంటల వరకూ శ్రేణులతో సమావేశం కానున్నారు. మధ్యాహ్నం బయల్దేరి అనంతపురం వెళ్ళనున్నారు.

టీడీపీలోనే బీసీలకు సముచితస్థానం: పాశిం



కార్యక్రమంలో మాట్లాడుతున్న సునీల్‌కుమార్

చిల్లకూరు, జనవరి 23: బీసీలకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించిన ఘనత టీడీపీకే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని తిక్కవరంలో జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఎన్టీఆర్ 20శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, చంద్రబాబునాయుడు 34 శాతానికి పెంచారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీసీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. బీసీ నాయకులపై దౌర్జన్యాలకు పాల్పడుతూ వారి అరెస్ట్ చేసి ఇబ్బందులకు గురిచేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా 79 మంది నాయకులను హత్య చేయించిందన్నారు. బీసీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసి బలహీన వర్గాల అభ్యున్నతికి తిలోదకాలిచ్చిందని దుయ్యబట్టారు. బీసీలకు అండగా నిలిచేందుకు చంద్రబాబునాయుడు మినీ మేనిఫెస్టోలో బీసీ రక్షణ చట్టాన్ని రూపొందించారన్నారు. రానున్న ఎన్నికల్లో బీసీలందరూ టీడీపీకి అండగా నిలిచి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సన్నారెడ్డి వెంకటరమణారెడ్డి, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లురాజు, బిల్లు చెంచురామయ్య, గుండాల లీలావతి, ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ్డి, నెల్లటూరు చిరంజీవి, అన్నం మునిశేఖర్‌గౌడ్, మేకల కుమార్, మేగనూరు వెంకటకృష్ణయ్య, వెంకటేశ్వర్లు, సతీష్‌యాదవ్, బెల్లంకొండ రాజేంద్ర, యనమల దినేష్, శేఖర్, లీలాకుమార్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి



నల్లబ్యాడ్జీలతో నిరసనలు తెలుపుతున్న గురుకుల ఉద్యోగులు

నాయుడుపేట టౌన్, జనవరి 23: ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్(బీటీఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. నాయుడుపేటలో మంగళవారం బీటీఏ ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు పీఆర్సీ, డీఏ, పీఎఫ్ లోన్‌లు ఏపీజీఐ తదితర బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. జీవో 117ను రద్దు చేసి యాప్ భారం తగ్గించాలన్నారు. కార్యక్రమంలో బీటీఏ రాష్ట్ర అడిషనల్ సెక్రటరీ పేర్నాటి రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరావు జిల్లా మహిళా కార్యదర్శి సుశీలమ్మ, మండల అధ్యక్షుడు బాబు, ప్రధాన కార్యదర్శి చంద్రయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పెంచలయ్య, లక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు.

వాకాడు: మండలంలోని అశోక్ పిల్లర్ వద్ద బీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీటీఏ మండల అధ్యక్షుడు డీవీ రమణయ్య, ప్రధాన కార్యదర్శులు మస్తానయ్య, శ్రీనివాసులు, మస్తానయ్య, నాగరాజు, కస్తూరయ్య, సంజీవయ్య తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్పయాత్ర

పెళ్లకూరు, జనవరి 23: మండలంలోని శిరసనంబేడు, బంగారంపేట గ్రామాల్లో మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జరిగింది. యాత్ర జిల్లా కోఆర్డినేటర్ ఎద్దల నరేంద్రరెడ్డి కేంద్రప్రభుత్వ పథకాలను వివరించారు. ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఎంపీడీవో సురేష్‌బాబు, డాక్టర్ చంద్రమోహన్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు గోగుతోటి మురళి, సర్పంచు పెంచలయ్య పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

సూళ్లూరుపేట, జనవరి 23: సూళ్లూరుపేటలోని వీఎస్ఎస్‌సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెల్లూరు రెడ్‌క్రాస్ సౌజన్యంతో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎల్‌బీ శంకర్ శర్మ ప్రారంభించారు. 75 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విక్టోరియా రాణి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రాజా, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ అధికారులు ఏడుకొండలు, శ్రీనివాసులు, రెడ్ రిబ్బన్ కో ఆర్డినేటర్ అమ్మాజీ పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

వాకాడు, జనవరి 23: స్వర్ణముఖినది నుంచి దుగరాజపట్నం పొలాలకు సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని రైతులు మంగళవారం తహసీల్దారు నరసింహరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుగరాజపట్నం కాలువ గుండా సాగునీటిని విడుదల చేస్తామని ప్రజాప్రతినిధులు, సాగునీటి అధికారులు చెప్పడంతో సుమారు 2,200 ఎకరాల్లో వరిసాగు చేపట్టామన్నారు. అయితే పలువురు అడ్డుకున్నారనే నేపంతో కాలువకు నీళ్లివ్వడంలేని, దీంతో తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవతీసుకుని మూడు రోజుల్లో నీటిని విడుదల చేయకపోతే ధర్నాకు దిగుతామని రైతులు చెప్పారు.

అత్యాధునిక పరికరాల వినియోగంతో లాభం

నాయుడుపేట, జనవరి 23: అత్యాధునిక వ్యవసాయ పరికరాలను వినియోగించడం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి, లాభం పొందవచ్చని వేముగుంటపాళెం సర్పంచుహరీష్మా అన్నారు. నాయుడుపేట మండలంలోని అన్నమేడు, వేముగుంటపాళెంలో మంగళవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. డ్రోన్ ద్వారా ఎరువులు, పురుగు మందులు వాడకం గురించి వివరించారు. బీజేపీ నాయకులు రంగినేని కృష్ణయ్య, విజయభాస్కర్, రవి మహిళలకు సిలిండర్లను అందజేశారు. కార్యక్రమంలో జల విజయబాబురెడ్డి, పంచాయతీ సెక్రటరీలు గోపాల్, ప్రవళిక ఉన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించండి

నాయుడుపేట, జనవరి 23: గురుకులాల్లో పనిచేస్తున్న ఒప్పంద, పార్ట్ టైమ్ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ సంఘం రాష్ట్ర చైర్మన్ మోహన్‌రాజు అన్నారు. నాయుడుపేట ఎల్ఏసాగరంలోని సాంఘిక సంక్షేమ గురుకులం ఎదుట మంగళవారం నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. దీర్ఘకాలంగా ఉన్న అపరిష్కృత సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రవీంద్రబాబు, నాగేశ్వరరావు, రాజశేఖర్, రాఘవేంద్ర, బాబు, కస్తూరయ్య, వెంకటకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

వెంకటగిరిటౌన్, జనవరి 23: పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను ఏడీఏ నాగర్జున సాగర్ మంగళవారం తనిఖీ చేశారు. లైసెన్సు లేకుండా వ్యాపారాలు చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో సుజాత తదితరులు పాల్గొన్నారు.

వైసీపీతోనే సంక్షేమం

వెంకటగిరిటౌన్, జనవరి 23: వైసీపీతోనే సంక్షేమం సాధ్యమని ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయ కర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక 9వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

నేదురుమల్లిని కలిసిన నేతలు

వెంకటగిరి టౌన్, జనవరి 23: మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మిని స్థానిక నేతలు పలువురు కలిశారు. వైసీపీ పట్టణ అధ్యక్షుడు డిల్లీబాబు, రాష్ట్ర చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, లక్కమనేని కోటేశ్వరరావు, ఆరి శంకరయ్య, గౌస్‌భాషా, మహీదా, రాజారెడ్డి, కల్యాణి తదితరులు రాజ్యలక్ష్మిని కలిసి సన్మానించారు.

నేతాజీ జయంతి

వెంకటగిరి టౌన్, జనవరి 23: స్థానిక కాశీపేట కూడలిలో నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమలో ఫౌండేషన్ అధ్యక్షుడు అలిమిలి మల్లికార్జున, ఎస్ఐ నరసింహారావు, రామకృష్ణ, సుంకర రవి, నర్రా రవి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

కోట: మండల పరిధిలోని విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాల, కోటలో సుభాష్‌చంద్రబోస్ జయంతిని నిర్వహించారు.

రహదారి నిబంధనలు పాటించండి



కరపత్రాలను అందజేస్తున్న ఎంవీఐ సునీల్

గూడూరు, జనవరి 23: వాహనాలను నడిపే సమయంలో రహదారి నిబంధనలు పాటించడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని ఎంవీఐ సునీల్ అన్నారు. మంగళవారం స్థానిక గమళ్లపాళెంలో రవాణాశాఖ అధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. కరపత్రాలను అందజేశారు. అతివేగంగా వాహనాలను నడపవద్దని, నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాహుల్, కరీం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మా కుమార్తెను అల్లుడే చంపేశాడు!

యువతి తల్లిదండ్రుల ఆరోపణ ● మృతదేహానికి పోస్టుమార్టం చేయాలని ప్రభుత్వాస్పత్రి ఎదుట బంధువుల ధర్నా



ఆస్పత్రి ఎదుట ధర్నా చేస్తున్న మృతురాలి బంధువులు

వెంకటగిరి, జనవరి 23: తమ బిడ్డను అల్లుడే చంపేశాడని వెంకటగిరి పట్టణంలోని 14వార్డు పరిధిలోని ధర్మాపురానికి చెందిన చేమూరు సుశీలమ్మ, పెంచలయ్య దంపతులు ఆరోపించారు. తమ కుమార్తె మృతదేహానికి పోస్టుమార్టం చేయాలంటే మంగళవారం ప్రభుత్వాస్పత్రి ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కుమార్తె రోజాకు పట్టణ పరిధిలోని 8వ వార్డు పరిధిలోని మరాటపల్లి ప్రాంతానికి చెందిన పరమాల శ్రీనివాసులుతో ఆరేళ్ల క్రితం వివాహం చేశామన్నారు. సంతానం కలుగలేదని, తన కుమారుడికి రెండో పెళ్లి చేస్తానంటూ అల్లుడు శ్రీనివాసులు తల్లి తరచూ గొడవపడేదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈనెల 16వ తేదీ మోటర్ బైక్‌పై వెళుతుండగా జరిగిన ప్రమాదంలో రోజా మృతి చెందినట్లు చెప్పి అంత్యక్రియలు నిర్వహించినట్లు పెంచలయ్య దంపతులు తెలిపారు. అయితే మృతి చెందిన తమ కుమార్తె మెడలో తాళిబొట్టులేక పోవడం, అల్లుడు శ్రీనివాసులుకు గాయాలు లేకపోవడం, బైక్‌కు ఎటువంటి దెబ్బలు తగలకపోవడంతో అనుమానించి ప్రశ్నించామని చెప్పారు. అల్లుడు శ్రీనివాసులు, అతని తమ్ముడు గిరీష్, తల్లి దుర్గమ్మ దురుసుగా సమాధానం చెప్పడంలో ఈ నెల 22వ తేదీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారని తెలిపారు. పూడ్చిన మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం చేయాలని తహసీల్దారు ఆదేశిస్తే స్థానిక ప్రభుత్వాస్పత్రి వైద్యులు నిరాకరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నా విషయం తెలుకున్న పోలీసులు ఆస్పత్రి వద్దకు చేరుకుని బాధితులతో చర్చించారు. స్థానిక వైద్యులు మాట్లాడుతూ పూడ్చిన శవానికి తాము పోస్టుమార్టం చేస్తే ఆధారాలు లభించవని చెప్పారు. ఫోరెన్సిక్ నిపుణులతో శవపరీక్ష చేయించాలని సూచించారు.

సూళ్లూరుపేటలో టీడీపీ జెండా ఎగరవేస్తాం: నెలవల



సమావేశంలో మాట్లాడుతున్న మాజీఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

పెళ్లకూరు, జనవరి 23: వచ్చే ఎన్నికల్లో సూళ్లూరుపేట నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగరవేస్తామని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. పెళ్లకూరు మండలంలోని కొత్తూరు టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో అవినీతి, అరాచాకం, దోపిడీ, దౌర్జన్యకాండ పాలన సాగిస్తున్న వైసీపీని ప్రజలు భూస్థాపితం చేయడం ఖాయమన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్రతో పార్టీకి పూర్వవైభవం వచ్చిందన్నారు. వైసీపీ అడుగడుగునా ఎన్ని అడ్డంకులు సృష్టించిన యువగళం పాదయాత్రను దిగ్విజయంగా పూర్తిచేసి పార్టీ శ్రేణులకు తానున్నానంటూ నారా లోకేశ్ భరోసా కల్పించారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ, జనసేన కూటమి ప్రభంజనం సృష్టించబోతుందని ధీమా వ్యక్తం చేశారు. రెండు దపాలుగా సూళ్లూరుపేట నియోజకవర్గంలో టీడీపీ ఓటమి చెందినా వచ్చే ఎన్నికల్లో విజయం తథ్యమని స్పష్టం చేశారు. అందరం కలసికట్టుగా పనిచేసి నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగరవేస్తామని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, నాయకులు శేఖర్‌నాయుడు, ప్రసాద్‌నాయుడు, సుధీర్‌రెడ్డి, సుధీర్, రామకృష్ణ, మునిరామయ్య, సిద్దులయ్య, కేవీ నాయుడు, హరినాయుడు, పోలయ్య, యుగంధర్, సుబ్రహ్మణ్యంరెడ్డి, వెంకటేశ్వర్లు, గురవయ్య, సుగుణమ్మ, సుజాతమ్మ, చెంగమ్మ, ఉదయ్‌నాయుడు, నరేంద్రనాయుడు, పరుశురాం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్తూరుపాడు రిజర్వాయరు నిర్మాణం ఆపింది ఆనమే: రాంకుమార్ రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న రాంకుమార్ రెడ్డి

డక్కిలి, జనవరి 23: అల్తూరుపాడు రిజర్వాయరు నిర్మాణ పనులు ఆగిపోవడానికి వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డే కారణమని వైసీపీ ఇన్‌చార్జి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం డక్కిలిలో వెలుగు కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన మాట్లాడుతూ రూ.470 కోట్లతో అల్తూరుపాడు రిజర్వాయరుకు ప్రభుత్వం రీటెండరు పిలిచి పనులు ప్రారంభిస్తే ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి అడ్డుకోవడంతో కాంట్రాక్టు పనులు నిలిపివేయాల్సి వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌ను చూసి ఆనంను ప్రజలు గెలిపించారే తప్ప ఆయన చరిత్ర చూసి కాదన్నారు. మంత్రి పదవి దక్కలేదని ఏమీ పట్టించుకోకపోవడంతో ఆయన్ను పక్కన పెట్టి తనకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారని తెలిపారు. అనంతరం డక్కిలిలో వైసీపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చెలికం శంకరరెడ్డి, చింతల శ్రీనవాసులు రెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి, కాల్తీరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, వెంకటాద్రి, కృష్ణ, నర్రావుల వేణుగోపాల్ నాయుడు, కోళ్లపూడి వేణుగోపాల్, బండి రమేష్‌రెడ్డి, మాదమాల నారాయణరెడ్డి, ఆదిరెడ్డి మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే బయటకు పంపారు: ఆనం

వెంకటగిరి టౌన్, జనవరి 23: అభివృద్ధి జరగడం లేదని ప్రశ్నించినందుకు వైసీపీ నుంచి తనను బయటకు పంపారని ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 40ఏళ్ల రాజకీయ జీవితంలో నాపై చేసిన ఆరోపణలను ఎవరూ నిరూపించలేదన్నారు. పార్టీ నుంచి తొలగించినా ఎమ్మెల్యే పదవి నుంచి ఎవరూ నన్ను తొలగించలేరని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుతో స్థానిక సంస్థలు పూర్తిగా నిర్వీర్యం అయిపోయాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులు కూడా పంచాయతీలకు సక్రమంగా అందడంలేదన్నారు. వైసీపీ బ్రాండ్ కింద ఎమ్మెల్యేగా తాను ఇక్కడ పని చేయలేని, నేదురుమల్లి చేసిన ఆరోపణలకు రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెపుతారని ఆనం అన్నారు.

ఉపాధిలో ఎవరికి పనులు కల్పించారు?

వెంకటగిరి టౌన్, జనవరి 23: మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా ఎవరికి పనులు కల్పించారని సర్పంచి మస్తాన్ ప్రశ్నించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ తంబిరెడ్డి తనూజారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. పంచాయతీల్లో ఉపాధి పనులు నామమాత్రంగా జరుగుతున్నాయని, కనీసం శ్మశాన వాటికలకు మట్టి రోడ్డు వేయాలన్నా కుదరడం లేదని సర్పంచి మస్తాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందించిన ఏపీవో మండలంలో రూ.9.50 కోట్లతో చెక్ డ్యాంలు, ఉద్యాన పనులు, నీటి గుంటల నిర్మాణం పనులు చేపట్టామన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సమ్మెలోకి వెలుగు సిబ్బంది

బాలాయపల్లి, జనవరి 23: వైఎస్సార్ క్రాంతి పథం సిబ్బంది తమను పర్మినెంట్ చేయాలని డిమాండ్‌తో సమ్మెలోకి వెళ్లినట్లు ఆ యూనియన్ నాయకులు మంగళవారం తెలిపారు. తమ డిమాండ్లను అంగీకరించే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు.

కోట: స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం సిబ్బంది సమ్మెలోకి వెళ్లడంతో కార్యాలయానికి తాళాలు వేశారు.

సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ పట్టాలు దాటబోయిన ప్రయాణికుడు రైలు ఢీకొని మృతి

తడ, జనవరి 23: సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ పట్టాలు దాటుతున్న ప్రయాణికుడుని రైలు ఢీకొనడంతో మృతి చెందాడు. తడ రైల్వే స్టేషన్‌లో మంగళవారం ఉదయం 9.30 గంటల సమయంలో సుమారు 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు కలిగిన సెల్‌ఫోన్‌లో మాట్లాడుకుంటూ మొదటి ప్లాట్‌ఫామ్ నుంచిపట్టాలు దాటి రెండో ప్లాట్‌ఫాం వైపు వెళ్తుండగా కన్యాకుమారికి వెళ్లే సూపర్‌ఫాస్టు రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రయాణికుడు అక్కడిక్కడే మృతి చెందాడు. అతని వద్ద ఉన్న లగేజీని పరిశీలించినా ఎటువంటి ఆధారాలు లభించకలేదు. మృతదేహాన్ని రైల్వే పోలీసులు సూళ్లూరుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేశారు.

33757 డ్వాక్రా సంఘాలకు 298.67కోట్ల ఆసరా



స్టాళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటరమణా రెడ్డి

వెంకటగిరి టౌన్, జనవరి 23: జిల్లాలోని 33,757స్వయం సహాయక సంఘాలకు వైఎస్సార్ ఆసరా పథకం కింద రూ.298.67కోట్లను జమ చేసినట్లు కలెక్టర్ వెంకటరమణా రెడ్డి తెలిపారు.వెంకటగిరిలోని ఎన్‌జేఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో డ్వాక్రా సంఘాల మహిళలకు ఆసరా లబ్ధికి సంబంధించిన నమూనా చెక్కును అందజేశారు. అంతకు ముందు మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆయన పరిశీలించారు. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజరు సుభాష్,డీఆర్‌డీఏ పీడీ రాధమ్మ,మెప్మా పీడీ జ్యోతి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆమ్‌ఆద్మీ పార్టీతోనే అవినీతి ప్రక్షాళన

గూడూరు, జనవరి 23: ఆమ్ ఆద్మీపార్టీతోనే రాష్ట్రంలో అవినీతి రాజకీయ ప్రక్షాళన మార్పు సాధ్యమవుతుందని ఆపార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మణి నాయుడు అన్నారు. మంగళవారం స్థానిక జాతీయ రహదారి సమీపంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో ఆమ్ ఆద్మీపార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పెచ్చుమీరిపోయిందన్నారు. ఢిల్లీలో సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వ విద్య, వైద్య వ్యవస్థను దేశంలోనే ఉన్నత స్థానంలో నిలిపారన్నారు. ప్రజలంతా అభివృద్ధిని కాంక్షించే ఆమ్ ఆద్మీపార్టీని ఆదరించాలన్నారు. కార్యక్రమంలో రమేష్, కోడివాక చందు, రవి, శ్రావణ్‌కుమార్, సుధాకర్, అమరేంద్ర, కళ్యాణ్, అజయ్, మణి తదితరులు పాల్గొన్నారు.

ఆహార పొట్లాల పంపిణీ

గూడూరు, జనవరి 23: స్థానిక ఏరియా ఆస్పత్రిలో మంగళవారం నారా లోకేశ్ పుట్టిరోజు సందర్భంగా టీడీపీ కార్యకర్త చిరంజీవి కుమారుడు చిన్నారి అనిత్‌కుమార్ రోగులకు ఆహార పొట్లాలు, మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు.



గూడూరులో మాజీ ఎమ్మెల్యే పాశిం, నాయుడుపేటలో మాజీ ఎంపీ నెలవల, సూళ్లూరుపేటలో టీడీపీ జిల్లా కార్యదర్శి సతీష్‌రెడ్డి, దొరవారిసత్రంలో మండల అధ్యక్షుడు శ్రీనివాసులు నాయుడు కేక్ కటింగ్

ఘనంగా నారా లోకేశ్ జన్మదిన వేడుకలు

గూడూరు, జనవరి 23: పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నారా లోకేశ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో శీలం కిరణ్‌కుమార్, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లురాజు, బిల్లు చెంచురామయ్య, వాటంబేడు శివకుమార్, మట్టం శ్రావణి, భారతి, శ్రీదేవి, ప్రణీత్, చరణ్, వెంకటేష్, సునీల్, సందీప్, పరిమల రాజేష్, పుట్టి గోపాలయ్య తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరి: స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద నారా లోకేశ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. టీడీపీ, జనసేన నాయకులు కట్ చేశారు. అలాగే రాపూరు క్రాస్ రోడ్డు వద్ద ఉన్న డాక్టర్ బొలిగల మస్తాన్‌యాదవ్ చారిటబుల్ ట్రస్టు కార్యాలయంలో కేక్‌కట్ చేశారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. 13వ వార్డులో తెలుగు మహిళలు కేక్ కట్ చేశారు. జనసేన నాయకుడు గూడూరు వెంకటేశ్వర్లు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కేవీకే ప్రసాద్ నాయుడు, టీడీపీ నాయకులు పులికొల్లు రాజేశ్వరావు, బీరం రాజేశ్వరావు, కాపా శ్రీనివాసులు నాయుడు, గల్లా శ్రీనివాసులు, మల్లారం బాబు, గరిట చెంచయ్యయాదవ్, టీడీఆర్, చక్రాల ఉషా, రుద్రాక్ష కౌశల్యమ్మ తదితరులు ఉన్నారు.

డక్కిలి: నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా డక్కిలో టీడీపీ నాయకులు కేక్‌కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు. మాజీ జడ్పీటీసీ ఏలేశ్వరం రామచద్రయ్య నాయుడు, చెలికం బాస్కరరెడ్డి, పీపీ చౌదిరి, పోకూరు రమేష్, కుమార్ యాదవ్, వెంకటాద్రి, పెంచలరెడ్డి, చిన్నా పాల్గొన్నారు.

వాకాడు: స్థానిక అశోక్‌పిల్లర్ ప్రాంగణంలో నారా లోకేశ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, తుమ్మల మోహన్‌నాయుడు, నెల్లూరు సుధాకర్‌రెడ్డి, అన్నమేటి చంద్రయ్య, వేణు నాయుడు, పసుపులేటి రాజయ్య, రౌతు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

కోట: పట్టణంలోని నల్లపరెడ్డి గోపాల్‌రెడ్డి విగ్రహం వద్ద టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి తరుమలశెట్టి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. టీడీపీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి తీగల సురేష్‌బాబు, కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి, ఎంపీటీసీలు షంషుద్దీన్, దారా సురేష్, నౌషాద్, నాయబ్‌రసూల్, పోలమ్మ, బాబు, మధుయాదవ్, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

బాలాయపల్లి: స్థానిక టీడీపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు రాయి మస్తాన్ నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. క్లస్టర్ ఇన్‌చార్జి రాయి సత్యంనాయుడు, మండల ప్రధాన కార్యదర్శి కూను శ్రీహరి, తాళ్లూరు ప్రసాద్ నాయుడు, సీవీకే నాయులు, పులకంటి మురళి, బాబురెడ్డి, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

దొరవారిసత్రం: స్థానిక టీడీపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు వేమసాని శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మనోహర్‌రెడ్డి, ఎస్సీసెల్ అధ్యక్షుడు గోను శంకరయ్య, మారంరెడ్డి గోపాల్‌రెడ్డి, సుబ్బారెడ్డి, మాజీ జడ్పీటీసీ ఇట్టగుంట రత్నయ్య, యాగాని కృష్ణమూర్తి, ఉదయశంకర్, రవీంద్రనాయుడు, నాగేంద్రనాయుడు, బందిల రామకృష్ణయ్య, కేశవ్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేట టౌన్: పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద నారా లోకేశ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, పట్టణ అధ్యక్షుడు కందల కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీపతి బాబు, మైలారి రాజశేఖర్, గూడూరు సుధీర్‌రెడ్డి, పెనల కిషోర్‌బాబు, సుబ్బారావు, గీతారెడ్డి, లక్ష్మయ్య, రహమాన్, కిషోర్, రవి, వెంకటేశ్వర్లు, లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేట: నారా లోకేశ్ జన్మదిన సందర్భంగా టీడీపీ జిల్లా కార్యవర్గ కార్యదర్శి దార్ల రాజేంద్ర, ఏఎంసీ మాజీ చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. తెలుగు యువత జిల్లా కార్యదర్శి మొండెం బాబు, తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు సుజాతమ్మ సుగుణమ్మ, కార్యదర్శి శివ, ముత్యాలయ్య, దినేష్, అయ్యప్ప, పరుశురామ్ పాల్గొన్నారు.

సూళ్లూరుపేట: స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద నారా లోకేశ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్‌చేసి అందరికీ స్వీట్లు పంచారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట రమేష్, ఏజీ కిషోర్, బీసీ సెల్ నాయకులు చిట్టేటి పెరుమాల్, వేనాటి జనార్ధన రెడ్డి, నాపా మునిరాజా, తిరుపాల్, గండవరం రమేష్ రెడ్డి, మంజుల, వంకా రమేష్ పాల్గొన్నారు.

ఓజిలి: మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో నారా లోకేశ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మండల కన్వీనరు గుజ్జలపూడి విజయకుమార్ నాయుడు కేక్ కట్ చేశారు. మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి, ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పాడి వెంకటసుబ్బయ్య, మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ ఖలీల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, యూనిట్ ఇన్‌చార్జిలు పాదర్తి ప్రకాశ్‌నాయుడు, మల్లికార్జున్‌రాజు, నాయకులు సతీష్‌చంద్ర, పురుషోత్తంరాజు, కార్తీక్‌రాజు, సుబ్రహ్మణ్యంరాజు, అల్లాభక్షు, కలపాటి పుల్లయ్య పాల్గొన్నారు.



వెంకటగిరిలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు



కోట ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



వాకాడులో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నేతలు



ఓజిలిలో...